


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చూరగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్ జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి : 04 సంచిక : 502 హైదరాబాద్  సంపాదకులు  బి.అనిల్ కుమాం 23-ఫిబ్రవరి 2025     పేజీలు  : 16 వెల రూ.6/



## సర్వే పకడ్బందీగా చేశాం

**.. ఎవరికి సందేహం అవసరం లేదు  డిప్యూటీ సీఎం భట్టి**

హైదరాబాద్,  బిసి సర్వే పకడ్బందీగా జరిగిందన్నారు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క . ఫైనల్ గా బీసీ జనాభా 56 శాతమని, కేటీఆర్ లాంటి వాళ్ళు సర్వేలో పాల్గొనలేదని ఆయన పేర్కొన్నారు. ప్రజాభవన్‌లో బీసీ నేతలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి భట్టి తో పాటు , పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ముఖ్యంగా బీసీ కులగణన, 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశంపై చర్చిస్తున్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. ఛాలెంజ్ గా తెలంగాణ ప్రభుత్వం సర్వే చేసిందని, ఎవరికి సందేహం అవసరం లేదన్నారు ఇంత బాగా సర్వే చేస్తే కూడా రాజకీయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. మనం ఇంత చేసినా కొందరు రాజకీయం చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ సమాజం రాజకీయ ప్రేరేపితం కాబట్టి అంటుంటారని, బీఆర్ఎస్.. బీజేపీ బాగోలేదు అని చెప్పడంతో బీసీలకు లబ్ధి చేయొద్దు అని ఆలోచనతో.. అందుకే బాగోలేదు అంటున్నారన్నారు.

# రేపు సీఎం రేవంత్‌రెడ్డి రాక






కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల స్థానాన్ని తిరిగి కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నది. ఈనెల 25న ప్రచారం ముగియనుండగా 24న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లా పర్యటన ఖరారు కావడం ప్రాధాన్యాన్ని సంతరించుకున్నది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన పథకాలు, చేకూర్చిన లబ్ధి, భవిష్యత్‌లో చేపట్టనున్న కార్యక్రమాలు వివరించి పట్టభద్రుల్లో పార్టీపై మరింత సానుకూలత సాధించే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఈ పర్యటనను రూపొందించుకున్నారని చెబుతున్నారు. సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డితోపాటు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జిల్లా మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ పాల్గొననున్నారు.

**ఎస్సారార్ కళాశాల మైదానంలో..**

కరీంనగర్ ఎస్సారార్ కళాశాల మైదానంలో సమావేశాన్ని ఏర్పాటు చేసేందుకు కాంగ్రెస్ నేతలు ప్రయత్నాలు ప్రారంభించారు. ప్రజాపాలన వచ్చిన తర్వాత చేపట్టిన కార్యక్రమాలను వివరించి, పట్టభద్రులు ఆలోచించి కాంగ్రెస్‌కు ఓటు వేయాలని ముఖ్యమంత్రి కోరాలని భావిస్తున్నట్లు సమాచారం. మొదటి ప్రాధాన్య ఓటుతోనే గెలిచేలా ఎన్నికల వ్యూహాన్ని సిద్ధం చేసుకుని రాబోయే మూడు రోజుల్లో క్షేత్రస్థాయిలో ప్రతి ఓటరును కలిసి అభ్యర్థి గెలుపునకు కార్యకర్తలు కృషిచేసేలా వ్యూహం రూపొందించి మంత్రులు, ఎమ్మెల్యేల పర్యవేక్షణలో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

**సమన్వయ బాధ్యతలు సంతోష్‌కుమార్ రుద్రకు..**

ఎమ్మెల్సీ ఎన్నికల స్ట్రాటజీ అమలు, సమన్వయ బాధ్యతలను సంతోష్‌కుమార్ రుద్రకు అప్పగిస్తూ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ రూపొందించిన వ్యూహాన్ని మండల, గ్రామ, బూత్ స్థాయిల్లోకి తీసుకువెళ్లి ఆయన అమలు చేస్తారు. ఓటరును కలిసి పోలింగ్ బూత్‌కు వచ్చేలా చూడడం, క్షేత్రస్థాయి శ్రేణులు, మండల, జిల్లా స్థాయి నాయకుల సమన్వయం చేసే బాధ్యతలు అప్పగించారు. ఎమ్మెల్యేలు, మంత్రుల సమన్వయంతో అభ్యర్థి గెలుపునకు కృషిచేసి ఎప్పటికప్పుడు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి రిపోర్టు చేయాలని సూచించారు. గత ఎన్నికల్లో మొదటి ప్రాధాన్య ఓటుతోనే జీవన్‌రెడ్డిని గెలిపించుకున్న మాదిరిగా ఈసారి కూడా నరేందర్‌రెడ్డిని గెలిపించుకొని తమ స్థానాన్ని నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ భావిస్తున్నది.

## భూగర్భ జలాలు ఎండిపోవడానికి వారే కారణం..

**కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు..**



**హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థ పాలనతో రాష్ట్రవ్యాప్తంగా 430 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ఆరోపించారు. ముందు చూపు లేకుండా ఏడాది కాలంగా ప్రాజెక్టులు, రిజర్వాయర్లు ఎండబెట్టడం వల్లే అన్నదాతలు తీవ్ర సాగునీటి సంక్షోభం ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు.**



## ఏ భాష అవసరమో తమిళులకు తెలుసు

**-'హిందీ' వివాదంపై కమల్ హాసన్ హెచ్చరిక**
**దానిపై ఆటలొద్దు**
**- 'హిందీ' వివాదంపై కమల్ హాసన్ హెచ్చరిక**

న్యూఢిల్లీ : హిందీ భాష విషయంలో కేంద్రం, తమిళనాడు ప్రభుత్వం మధ్య వివాదం కొనసాగుతోంది.

## కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది



**-మేనిఫెస్టో అమలు చేస్తామంటేనే ఎమ్మెల్సీ ఎన్నికల నుంచి తప్పుకున్నా**
**- మాజీ డీఎస్పీ గంగాధర్**
**- ఇప్పుడు పట్టించుకోవడం లేదని ఆవేదన**

హైదరాబాద్: ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో పోలీస్ ఉద్యోగాన్ని వదులుకుని కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న తనను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని మాజీ డీఎస్పీ ఎం. గంగాధర్‌ఆరోపించారు.

## తెలంగాణలో కొలువుల జాతర..
# ఆ ఫైల్‌పై సీతక్క సైన్

హైదరాబాద్, ఫిబ్రవరి 22: రాష్ట్రంలోని మహిళా శిశు సంక్షేమ శాఖలో  కొలువుల జాతర మొదలైంది. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల ఖాళీల భర్తీకి ప్రభుత్వం  నుంచి గ్రీన్‌సిగ్నల్ వచ్చేసింది. ఖాళీల భర్తీకి సంబంధించిన ఫైల్ మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క  సంతకం చేశారు.



## ఆ ఇద్దరు ఐపిఎస్ లు రిలీవ్
# పెండింగ్ లో కరీంనగర్ సిపి



హైదరాబాద్  తెలంగాణలో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు ఐపీఎస్ అధికారులు అంజనీ కుమార్, అభిలాష్ బిస్తా, అభిషేక్ మహంతీలను రిలీవ్ చేయాలని కేంద్రం తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ముగ్గురు అధికారులను వెంటనే ఆంధ్రాకు రిపోర్టు చేయాలని కేంద్ర హెూంశాఖ ఆదేశించింది.

## భూగర్భ జలాలు ఎండిపోవడానికి వారే కారణం.. కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు..

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థ పాలనతో రాష్ట్రవ్యాప్తంగా 430 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ఆరోపించారు. ముందు చూపు లేకుండా ఏడాది కాలంగా ప్రాజెక్టులు, రిజర్వాయర్లు ఎండబెట్టడం వల్లే అన్నదాతలు తీవ్ర సాగునీటి సంక్షోభం ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. ఇది కాలం తెచ్చిన కరవు కాదని, చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరవంటూ ధ్వజమెత్తారు. ఫిబ్రవరి నెలలో ఎండలు బాగా రావడం వల్లే భూగర్భ జలాలు అడుగంటిపోయాయని రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ ఆగ్రహించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులూ రాలేదని చెప్పారు. ఈ మేరకు కోదండరెడ్డికి కౌంటర్ ఇస్తూ ఎక్స్ వేదికగా మాజీ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు.

**కేటీఆర్ ఏమన్నారంటే..**

"తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టు, రిజర్వాయర్లను ఏడాది కాలంగా ఎండబెట్టడం వల్లే తెలంగాణలో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. పదేళ్లపాటు సాగిన బీఆర్ఎస్ ప్రభుత్వంలో చెరువులు, కుంటలు నిండుకుండలను తలపించాయి. ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం సరైన విధంగా నిర్వహించడం వల్లే ఏ రోజూ నీటి కష్టాలు రాలేదు. భూగర్భ జలాలూ పడిపోలేదు. కానీ కాంగ్రెస్ సర్కార్ చేతకానితనం వల్ల ఏడాది కాలంలోనే భూగర్భ జలాలు పాతాళానికి పడిపోయాయి. సమైక్య రాష్ట్రం నాటి దుస్థితి నేడు కనిపిస్తోంది. రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్‌గా కోదండరెడ్డి ఉంటూ వాస్తవాలు చెప్పాల్సింది పోయి వాటిని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఫిబ్రవరి నెలలోనే ఎండలు ముదరడం వల్ల భూగర్భ జలాలు పడిపోయాయని కోదండరెడ్డి చెప్పడం దారుణం. కళ్లముందే ఎండిపోతున్న పంటలను కాపాడుకోలేక రైతులు విలవిల్లాడుతుంటే.. బోర్లు వేసి ఆర్థికంగా నష్టపోవద్దని ఆయన ఉచిత సలహా ఇచ్చి చేతులు దులుపుకోవడం విడ్డూరంగా ఉంది. అసలు ఈ దుస్థితి ఎందుకు వచ్చిందో, దీని నుంచి గట్టేందుకు ఏం చేయాలో ఆలోచించకుండా పూర్తిగా చేతులెత్తేయడం అన్నదాతలను వంచించడమే. పంటలను కాపాడాల్సిన ప్రభుత్వం తన బాధ్యతను మరిచి, మా వల్ల కాదని చెప్పడం, మీరే కాపాడుకోండని జారుకోవడం క్షమించరాని నేరం.

మీ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు కరవు, కాటకాలు రావడం సహజమని చెప్పడం అన్యాయం. కాంగ్రెస్ సృష్టించిన ఈ సాగునీటి సంక్షోభం నుంచి తప్పించుకోలేరు. ఇప్పటికే వ్యవసాయరంగం గురించి కనీస అవగాహన లేని ముఖ్యమంత్రి నిర్వాకంతో 430 మంది అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారు. కాంగ్రెస్ సర్కార్ చేసిన మోసానికి రుణమాఫీ కాక, పెట్టుబడి సాయం అందక



లక్షలాది మంది రైతులు అప్పులపాలై అవస్థలు పడుతున్నారు. దీనికి తోడు పంటలకు సాగునీటి వసతి లేకపోవడంతో బోర్లు వేసినా చుక్కనీరు రాక మరింత ఆర్థికంగా చితికిపోతున్నారు. ఈ విపత్కర పరిస్థితుల్లో తీవ్ర నిరాశలో ఉన్న రైతాంగానికి భరోసా కల్పించాల్సిన పాలకులే అస్త్రసన్యాసం చేపట్టారు. ఇలాంటి సందర్భం దేశ చరిత్రలోనే లేదు. పదేళ్లపాటు సంతోషంగా సాగిన సాగును కన్నీటి సేద్యం చేసినందుకు తెలంగాణ రైతాంగానికి ముఖ్యమంత్రి, కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలి. రాజకీయ కక్షతో నిర్లక్ష్యం చేసిన కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన మరమ్మతులు వెంటనే చేసి రివర్స్ పంపింగ్ ద్వారా యుద్ధప్రాతిపదికన రిజర్వాయర్లు, చెరువులు, కాల్వలు నింపి పంటలు కాపాడాలి. లేకుంటే కాంగ్రెస్ పార్టీని, ఈ ముఖ్యమంత్రిని అన్నదాతలు ఎప్పటికీ క్షమించరని" కేటీఆర్ ట్వీట్ చేశారు.

# రేపు సీఎం రేవంత్‌రెడ్డి రాక

కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల స్థానాన్ని తిరిగి కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నది. ఈనెల 25న ప్రచారం ముగియనుండగా 24న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లా పర్యటన ఖరారు కావడం ప్రాధాన్యాన్ని సంతరించుకున్నది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన పథకాలు, చేకూర్చిన లబ్ధి, భవిష్యత్‌లో చేపట్టనున్న కార్యక్రమాలు వివరించి పట్టభద్రుల్లో పార్టీపై మరింత సానుకూలత సాధించే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఈ పర్యటనను రూపొందించుకున్నారని చెబుతున్నారు. సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డితోపాటు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జిల్లా మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ పాల్గొననున్నారు.

**ఎస్సారార్ కళాశాల మైదానంలో..**

కరీంనగర్ ఎస్సారార్ కళాశాల మైదానంలో సమావేశాన్ని ఏర్పాటు చేసేందుకు కాంగ్రెస్ నేతలు ప్రయత్నాలు ప్రారంభించారు. ప్రజాపాలన వచ్చిన తర్వాత చేపట్టిన కార్యక్రమాలను వివరించి, పట్టభద్రులు ఆలోచించి కాంగ్రెస్‌కు ఓటు వేయాలని ముఖ్యమంత్రి కోరాలని భావిస్తున్నట్లు సమాచారం. మొదటి ప్రాధాన్య ఓటుతోనే గెలిచేలా ఎన్నికల వ్యూహాన్ని సిద్ధం చేసుకుని రాబోయే మూడు రోజుల్లో క్షేత్రస్థాయిలో ప్రతి ఓటరును కలిసి అభ్యర్థి గెలుపునకు కార్యకర్తలు కృషిచేసేలా వ్యూహం రూపొందించి మంత్రులు, ఎమ్మెల్యేల పర్యవేక్షణలో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

**సమన్వయ బాధ్యతలు సంతోష్‌కుమార్ రుద్రకు..**




ఎమ్మెల్సీ ఎన్నికల స్ట్రాటజీ అమలు, సమన్వయ బాధ్యతలను సంతోష్‌కుమార్ రుద్రకు అప్పగిస్తూ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ రూపొందించిన వ్యూహాన్ని మండల, గ్రామ, బూత్ స్థాయిల్లోకి తీసుకువెళ్లి ఆయన అమలు చేస్తారు. ఓటరును కలిసి పోలింగ్ బూత్‌కు వచ్చేలా చూడడం, క్షేత్రస్థాయి శ్రేణులు, మండల, జిల్లా స్థాయి నాయకుల సమన్వయం చేసే బాధ్యతలు అప్పగించారు. ఎమ్మెల్యేలు, మంత్రుల సమన్వయంతో అభ్యర్థి గెలుపునకు కృషిచేసి ఎప్పటికప్పుడు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి రిపోర్టు చేయాలని సూచించారు. గత ఎన్నికల్లో మొదటి ప్రాధాన్య ఓటుతోనే జీవన్‌రెడ్డిని గెలిపించుకున్న మాదిరిగా ఈసారి కూడా నరేందర్‌రెడ్డిని గెలిపించుకొని తమ స్థానాన్ని నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ భావిస్తున్నది.

# సర్వే పకడ్బందీగా చేశాం .. ఎవరికి సందేహం అవసరం లేదు డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్, బిసి సర్వే పకడ్బందీగా జరిగిందన్నారు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క . ఫైనల్ గా బీసీ జనాభా 56 శాతమని, కేటీఆర్ లాంటి వాళ్ళు సర్వేలో పాల్గొనలేదని ఆయన పేర్కొన్నారు. ప్రజాభవన్‌లో బీసీ నేతలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి భట్టి తో పాటు , పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ముఖ్యంగా బీసీ కులగణన, 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశంపై చర్చిస్తున్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. ఛాలెంజ్ గా తెలంగాణ ప్రభుత్వం సర్వే చేసిందని, ఎవరికి సందేహం అవసరం లేదన్నారు ఇంత బాగా సర్వే చేస్తే కూడా రాజకీయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. మనం ఇంత చేసినా కొందరు రాజకీయం చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ సమాజం రాజకీయ ప్రేరేపితం కాబట్టి అంటుంటారని, బీఆర్ఎస్.. బీజేపీ బాగోలేదు అని చెప్పడంతో బీసీలకు లబ్ధి చేయొద్దు అని ఆలోచనతో.. అందుకే బాగోలేదు అంటున్నారన్నారు.

**సర్వే మనకు టార్చ్ లాంటిది**

ఇది మనకు టార్చ్ లాంటిదని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. దాన్ని అందుకుని ముందుకు పోవాలని, సీఎం రేవంత్ నీ అభినందిస్తున్నామన్నారు. సామాజిక సర్వే చేస్తే వచ్చే ఇబ్బందులు ఉంటాయని, కానీ రేవంత్ రాహుల్ గాంధీ అజెండానే నా అజెండా అని చెప్పారన్నారు. చాలా స్పష్టంగా ఉన్నారు సీఎం అని, సామాజిక



న్యాయం చేయడానికి అవకాశం వచ్చింది అని చెప్పారు . బీఆర్ఎస్. బీజేపీ కుట్ర చేస్తున్నాయని, బీసీలకు ఆ ఫలాలు అందొద్దు అని వారి ఆలోచన అని ఆయన విమర్శించారు. బీసీ లు చైతన్యవంతులుగా ఉంటే బిఆర్ఎస్ కి నష్టం జరుగుతుందని భయంతో ఉందని విమర్శించారు. అందుకే తప్పులు ఉన్నాయని తప్పుడు ప్రచారం చేస్తుందని ఆయన మండిపడ్డారు. దేశ వ్యాప్తంగా సర్వే చేయాల్సి వస్తుంది అని బీజేపీ ఈ సర్వేను అడ్డుకుంటుందని వ్యాఖ్యానించారు.

## ఆ ఇద్దరు ఐపిఎస్ లు రిలీవ్ పెండింగ్ లో కరీంనగర్ సిపి



హైదరాబాద్ తెలంగాణలో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు ఐపీఎస్ అధికారులు అంజనీ కుమార్, అభిలాష్ బిస్తా, అభిషేక్ మహంతీలను రిలీవ్ చేయాలని కేంద్రం తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ముగ్గురు అధికారులను వెంటనే ఆంధ్రాకు రిపోర్టు చేయాలని కేంద్ర హెూంశాఖ ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే రోడ్డు భద్రత డీజీగా




కొనసాగుతున్న అంజనీకుమార్, పోలీస్ ట్రైనింగ్ డిజిగా ఉన్న మరో ఐపీఎస్ అధికారి అభిలాష్ బిస్తాలను తెలంగాణ ప్రభుత్వం నేడు రిలీవ్ చేసింది.. ఈ ఇద్దరు అధికారులు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎపిలో రిపోర్ట్ చేయవలసిందిగా ఆదేశించింది.. ఇక ప్రస్తుతం కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న అభిషేక్ మహంతిని రిలీవ్ అంశాన్ని పెండింగ్ లో ఉంచింది.. ప్రస్తుతం ఆ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతుండగా కోడ్ అమలవుతున్నది.. దీంతో ఆయన రిలీవ్ విషయంలో ఎన్నికల సంఘానికి లేఖ రాసింది.. అక్కడి నుంచి సమాధానం వచ్చిన తర్వాత అభిషేక్ రిలీవ్ పై




ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది..

## తెలంగాణలో కొలువుల జాతర.. ఆ ఫైల్‌పై సీతక్క సైన్

హైదరాబాద్, ఫిబ్రవరి 22: రాష్ట్రంలోని మహిళా శిశు సంక్షేమ శాఖలో కొలువుల జాతర మొదలైంది. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల ఖాళీల భర్తీకి ప్రభుత్వం నుంచి గ్రీన్‌సిగ్నల్ వచ్చేసింది. ఖాళీల భర్తీకి సంబంధించిన ఫైల్ మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క సంతకం చేశారు. మొత్తం 6399 అంగన్వాడీ టీచర్లు, 7837 హెల్పర్ల పోస్టుల భర్తీకి రంగం సిద్ధమైంది. ఎన్నికల కోడ్ ముగియగానే నోటిఫికేషన్ జారీ అయ్యే అవకాశం ఉంది. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల పోస్టుల భర్తీకి సంబంధించి ఆయా జిల్లాల కలెక్టర్లు నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. మొత్తం 14,236 పోస్టులను తెలంగాణ ప్రభుత్వం భర్తీ చేయనుంది. తెలంగాణలో ఈ స్థాయిలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల కొలువులను భర్తీ చేయడం ఇదే తొలిసారి. ఖాళీల భర్తీ ప్రకియతో అంగన్వాడీలు మరింత పటిష్టంగా పనిచేయనున్నారు.

## కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది.. మేనిఫెస్టో అమలు చేస్తామంటేనే ఎమ్మెల్సీ ఎన్నికల నుంచి తప్పుకున్నా

### - మాజీ డీఎస్పీ గంగాధర్

### - ఇప్పుడు పట్టించుకోవడం లేదని ఆవేదన

హైదరాబాద్: ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో పోలీస్ ఉద్యోగాన్ని వదులుకుని కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న తనను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని మాజీ డీఎస్పీ ఎం. గంగాధర్‌ఆరోపించారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ సంఘాల నాయకులు పోకల కిరణ్‌కుమార్ మాదిగ, దయానంద్ తదితరులతో కలిసి ఆయన మాట్లాడారు. ఈ వార్తను కూడా చదవండి: నెల తిరక్కమునుపే జిల్లా నేతలపై చర్యలు..పార్టీ నిలబెట్టిన అభ్యర్థికి మద్ధతు ఇస్తే తన మేనిఫెస్టోను అమలుచేస్తామని కాంగ్రెస్ నేతలు చెప్పడంతో తన నామినేషన్ ఉపసంహరించుకున్నానని ఆయన పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, ఎమ్మెల్యే కె.సత్యనారాయణ తనను పిలిపించుకుని నామినేషన్ ఉపసంహరించుకునేలా చేశారన్నారు. అయితే ఇప్పుడు తనను పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. పోకల కిరణ్ కుమార్ మాదిగ, దయానంద్ మాట్లాడుతూ.. చిన్నతనం నుంచి గంగాధర్ పేదరికం అనుభవించారని, కష్టపడి పోలీస్ శాఖలో డీఎస్పీ స్థాయికి ఎదిగారన్నారు. పోలీస్ శాఖలో ఎలాంటి మచ్చ లేకుండా విధులు నిర్వర్తించారని కొనియాడారు. అలాంటి వ్యక్తి ప్రజలకు సేవ చేయాలని ఆలోచిస్తే కాంగ్రెస్ పార్టీ నేతలు మోసం చేయడం దారుణమన్నారు. గంగాధర్ రూపొందించిన మేనిఫెస్టో అమలుపై కాంగ్రెస్ పార్టీ నేతలు స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఏ భాష అవసరమో తమిళులకు తెలుసు

### -'హిందీ' వివాదంపై కమల్ హాసన్ హెచ్చరిక దానిపై ఆటలొద్దు

### - 'హిందీ' వివాదంపై కమల్ హాసన్ హెచ్చరిక

న్యూఢిల్లీ : హిందీ భాష విషయంలో కేంద్రం, తమిళనాడు ప్రభుత్వం మధ్య వివాదం కొనసాగుతోంది. ఈ వివాదంపై ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యమ్(ఎంఎన్ఎం) పార్టీ అధ్యక్షుడు కమల్ హాసన్ తాజాగా స్పందించారు. ఇది చాలా సున్నితమైన విషయమనీ, తేలికగా తీసుకోవద్దని హెచ్చరించారు. ఎంఎన్ఎం పార్టీ స్థాపించి ఎనిమిదేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా చెన్నైలోని పార్టీ ఆఫీస్‌లో కార్యకర్త లతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమల్ హాసన్ మాట్లాడుతూ.. 'తమిళులు భాష కోసం ప్రాణాలు అర్పించారు. అందుకే ఇలాంటి వాటితో ఆటలొద్దు. తమకు ఏ భాష అవసరమో తమిళులకు తెలుసు. ముఖ్యంగా పిల్లలు.. ఏ భాష కావాలో ఎంచుకునే జ్ఞానం వారికి ఉంది" అని కమల్ హాసన్ అన్నారు.

# విద్యార్థులకు భోజనం ప్లేట్లు వితరణ

## -సంధ్యా మోటార్స్ అధినేత లక్కిరెడ్డి సుధాకర్ రెడ్డి వితరణ

అక్షరవిజేత, మధిర.




మండల పరిధిలోని నక్కలగరువు గ్రామంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన కార్యక్రమానికి ప్లేట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు సంధ్య మోటార్స్ అధినేత లక్కిరెడ్డి సుధాకర్ రెడ్డి శనివారం మధ్యాహ్న భోజన ప్లేట్లను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు ప్లేట్లను వితరణ చేశారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గ్రామ పెద్దలు యరదేశి మల్లికార్జున్ మాట్లాడుతూ ప్లేట్లు లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులను గమనించి సంధ్యా మోటార్స్ వారి ద్వారా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో కూడా గ్రామంలో నెలకొన్న సమస్యలు వారి దృష్టికి తీసుకువెళ్లగా మంచి మనస్సుతో వారు సహకారం అందించారని ఆయన గుర్తుచేశారు ఈ సందర్భంగా వారికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండపినేని లక్ష్మీనారాయణ హెల్త్ డిపార్ట్మెంట్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగార్జున రావు , ఉపాధ్యాయులు వి వి కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ కుటుంబ సభ్యులు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## -ట్రైనీ ఐపీఎస్ రిత్విక్ సాయి

అక్షరవిజేత, మధిర.

మధిర సర్కిల్ పరిధిలో ఉన్న పోలీసు కుటుంబ సభ్యులందరూ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని



ట్రైనీ ఐపీఎస్ అధికారి రిత్విక్ సాయి కోరారు. శనివారం మధిర సీఐ కార్యాలయంలో ఖమ్మం కు చెందిన శరత్ మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందికి ఉచితంగా ఏర్పాటుచేసిన కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఐపీఎస్ రిత్విక్ సాయి మాట్లాడుతూ పోలీసులు నిరంతరం ప్రజలకు సేవలందిస్తూ ఆరోగ్యం విషయాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని మధిర సీఐ మధు సర్కిల్ పరిధిలో ఉన్న పోలీస్ కుటుంబ సభ్యులందరికీ ఉచితంగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ మధు బోనకల్ ఎస్సై మధుబాబు సర్కిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగాల సంఘం ఆర్థిక నేరాలపై అవగాహన సదస్సు.



అక్షరవిజేత, దేవరకొండ ప్రతినిధి




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం దేవరకొండ యందు శనివారం ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్ ఆధ్వర్యంలో జరిగిన జమావేశంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా కౌన్సిలర్ అంకులమ్మ హాజరైన పెన్షనదారులకు ఆర్థిక నేరాలు, మోసాల నుండి ఏవిధముగా తప్పించుకోవాలో మార్గాలు తెలియజేసినారు మరియు బ్యాంకులనుండి ఈవిధముగా సహాయం పొందవచ్చునో తెలియజేసినారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి అంకం చంద్రమౌళి మాట్లాడుతూ ఇప్పటి వరకు మాకు తెలియని బ్యాంకు సేవల గురించి మరియు ఆర్థిక నేరాల బారిన పడకుండా ఎలా జాగ్రత్త పడాలి, జరిగినప్పుడు ఎవరికి, ఎలా కాంప్లంట్ చేయాలి అనే విషయాలపై కౌన్సిలర్స్ అవగాహన కల్పించినందులకు కృతజ్ఞతలు తెలియజేసినారు. హాజరైన మిత్రులు తమ అనుమానాలను అడిగి సలహాలు పొందినారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ మహేష్, హేమ మరియు కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, ఆడిటర్ వనం బుచ్చయ్య, కార్యవర్గం సభ్యులు మునిని వీరయ్య, గుమ్మడవెల్లి కోటయ్య,జంపాల యాదగిరి, లోకేష్, కర్నాటి సత్యనారాయణ, వనం ముత్యాలు, మహమ్మద్ అలీ తదితరులు పాలుగోన్నారు.






# అట్టహాసంగా జాతీయ స్థాయి టెన్నిస్ టోర్నమెంట్ ప్రారంభం










**-చల్లపల్లి రాధమ్మ మెమోరియల్ పేరిట మెగా టోర్నీ**

**- టాస్ వేసి పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్**

**-విజేతకు దక్కనున్న రూ. 2.50 లక్షల నగదు బహుమతి**

అక్షర విజేత ఖమ్మం టౌన్ :

ఖమ్మం జిల్లాలో మొట్టమొదటిసారిగా జాతీయ స్థాయి టెన్నిస్ పోటీలకు ఖమ్మం వేదికైంది. అట్టహాసంగా ప్రారంభమైన టెన్నిస్ టోర్నమెంట్ ను చల్లపల్లి రాధమ్మ మెమోరియల్ పేరిట మెగా టోర్నీ ఆరంభమైంది. కాగా టాస్ వేసి పోటీలను జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ప్రారంభించారు. ఈ మెగా టోర్నమెంట్ లోవిజేతకు రూ. 2.50 లక్షల నగదు బహుమతి దక్కనుంది.

**ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...**

చల్లపల్లి రాధమ్మ మెమోరియల్ నేషనల్ మెన్స్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికిముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రజామిల్ ఖాన్ టాస్ వేసి మొదటి మ్యాచ్ ను ప్రారంభించారు. ఖమ్మం వేదికగా ఫిబ్రవరి 22వ తేదీ నుంచి మార్చి ఒకటి వరకు జరగనున్నది. నేషనల్ మెన్స్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ శనివారం ఉదయం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా కలెక్టర్ ముజామిల్ ఖాన్ మాట్లాడుతూ... టెన్నిస్ క్రీడ మనిషిలోని నైపుణ్యతను, క్రీడస్ఫూర్తిని చాటుతుందన్నారు. ప్రధానంగా మిగతా క్రీడలతో పోల్చితే టెన్నిస్ లో ఎక్కువగా స్నేహభావం, పోటీ తత్వం, మానసిక పరిపక్వత, అన్ని కలగల్సి ఉంటాయని ఆయన అన్నారు. టెన్నిస్ క్రీడలు మనిషిలో పోరాట తత్వాన్ని నేర్పుతాయని కలెక్టర్ అన్నారు. టెన్నిస్ క్రీడను అభివృద్ధి చేయడం ఖమ్మం జిల్లాకు గర్వకారణమని కలెక్టర్ అన్నారు. ఇంత మంచి కోర్టు, ఇంత మంచి టెన్నిస్ వాతావరణం ఏర్పాటు చేసుకోవడం మన జిల్లాలో ఉన్న టెన్నిస్ అసోసియేషన్ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన అన్నారు. రాబోవు రోజుల్లో మరింతగా మన క్రీడా స్ఫూర్తిగా చాటుకునేలాగా టెన్నిస్ క్రీడను అభివృద్ధి చేసుకుందామని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి జాతీయ మ్యాచ్‌ను కర్ణాటకకు చెందిన ఆర్యన్ మెహతా, మహారాష్ట్రకు చెందిన ఆదిత్య రానావడే అనే ఇద్దరు క్రీడాకారుల మధ్య తొలి మ్యాచ్‌ను కలెక్టర్ టాస్ వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టెన్నిస్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు చల్లపల్లి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ అనిల్ కాసినేని, ట్రెజరర్ కాంపాటి సత్యనారాయణ, డిఎస్ డీ ఓ టి సునీల్ రెడ్డి, చీఫ్ రిఫరీ ప్రవీణ్ నాయక్, అడిషనల్ ఎస్పీ కుమారస్వామి, ఖమ్మం నగర ప్రముఖులు కాళ్ల పాపారావు, ట్రాఫిక్ సిఐ సాంబశివరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్, కాళ్ల సూర్య, తదితరులు పాల్గొన్నారు.

# ముదిగొండ మాజీ ఎంపీపీ వారి సతీమణి ఆకస్మిక మృతి





**-సామినేని నాగమణి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, సండ్ర వెంకట వీరయ్య, లింగాల కమల్ రాజు.**

అక్షర విజేత ముదిగొండ :

ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం మేడేపల్లి గ్రామం లో ముదిగొండ మండల మాజీ ఎంపిపి సామినేని హరిప్రసాద్ సతీమణి శ్రీమతి సామినేని నాగమణి నేడు తెల్లవారుజామున ఆకస్మికంగా గుండెపోటుతో మృతిచెందారు.వారి పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేసిన ఎమ్మెల్సీ %డ% ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, ముదిగొండ మండల పార్టీ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మా రెడ్డి, చింతకాని మండల పార్టీ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, నాయకులు ముత్యాల వెంకటప్పారావు, బంక మల్లయ్య, పచ్చా సీతారామయ్య, మీగడ శ్రీనివాస్, శంకర్, పొట్ల ప్రసాద్, బిక్షం, రాము, మంకెన రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు. అంత్యక్రియలు ఆదివారంఉదయం 10 గంటలకు వారి స్వగ్రామం ముదిగొండ మండలం మేడిపల్లి గ్రామంలో ఉదయం 10 గంటలకు జరుగును.

# విద్యార్థులకు నాణ్యత లేకుండా పురుగులతో కూడిన భోజనం






**-ఇస్టా జూనియర్ కాలేజీలో**

**-మాకు అందరూ తెలుసు ఏం చేసుకుంటారో చేసుకోండి కాలేజ్ యజమాన్యం తీరు**

**-కాలేజ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్**

అక్షర విజేత పటాన్చెరువు

సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మున్సిపల్ పటేల్ గూడలోని ఇస్టా జూనియర్ కాలేజీలో నాణ్యత లేకుండా పురుగులతో కూడిన భోజనం తిని విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది,ఈ విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా సివిల్ ప్రొడక్షన్ లీగల్ సర్వీసెస్ అధ్యక్షుడు మహ్మద్ సల్మాన్, నేషనల్ జనరల్ సెక్రటరీ అజీజ్ అన్సారీ ఆధ్వర్యంలో ఇస్టా కాలేజీలోని వంటశాలను పరిశీలించారు. ప్రిన్సిపల్ అప్పటికప్పుడు వంట శాలను శుభ్రం చేయించారు. కనీస పరిశుభ్రత లేని వంటశాలలో పురుగులు, ఎలుకల మల విసర్జన తో కూడిన బియ్యం



కనిపించాయని, నాసిరకం పురుగులతో కూడిన భోజనం తిన్న విద్యార్థులు వాంతులు చేసుకున్నారని విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పట్టించుకోకుండా కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తూ నాకు అందరూ తెలుసు మీరు ఏం చేయలేరంటూ ప్రశ్నించిన వారి పట్ల ప్రిన్సిపల్ బెదిరింపులకు గురిచేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని పలు విద్యార్థి సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# ఖమ్మం నగరంలో చెరువుల ఆక్రమణలను వెంటనే తొలగించాలి

-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా.శ్రీకాంత్, డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ లు డిమాండ్.
-సిపిఎం ఆధ్వర్యంలో ఖమ్మం ఆర్.డి.ఓ కి విన్నతి.
-ఆక్రమణలను తొలగించకపోతే ప్రత్యక్ష ఆందోళనలకు దిగుతా-సిపిఎం నేతల హెచ్చరిక.



అక్షర విజేత ఖమ్మం :

ఖమ్మం నియోజకవర్గం ప్రధానంగా ఖమ్మంనగరంలోలకారం,ధంసలాపురం,ఖనపురం,వెలుగుమట్ల,మల్లెమడుగు చెరువుల ఆక్రమణలను తక్షణమే తొలగించి యఫ్. డి. యల్ బఫర్ జోన్లను నిర్ధరించాలని,అలాగే ఆక్రమించిన సంస్థల,వ్యక్తులనిర్మాణాలను,కార్యకలాపాలను,తప్పుడు పాస్ పుస్తకలను తక్షణమే నిరోధించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా.శ్రీకాంత్, డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ లు డిమాండ్ చేశారు.స్థానిక ఖమ్మం రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆర్.డి.ఓ కి నరసింహారావు గారికి విన్నతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మంలో అనేక సంవత్సరాల చరిత్ర కలిగి ఉన్న చెరువులను కాపాడటంలో పాలకులు విఫలం చెందుతున్నారని,అనేక చెరువులను ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించి నిర్మాణాలను చెప్పటారని ఫలితంగా చెరువుల విస్తీర్ణం తగ్గిపోతునాయన్ని వారు ఆవేదన వ్యక్తం చేశారు.వర్ష కాలంలో వర్షాలు,వరదలు వచ్చినప్పుడు తీవ్రమైన ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరుగుతుందని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు.అలాగే జి.ఓ నెం 58,59 లను అడ్డుపెట్టుకొని ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తులు,సంస్థలు ఆక్రమించిన మీరు నిర్ధారించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొవలని వారు కోరారు.అలాగే మున్నేరు కరకట్ట నిర్మాణంలో ఇళ్లు,భూములు కోల్పోతున్న వారికి ఆర్.ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని కోరారు. ఈ సమస్యలపై స్పందించిన ఆర్.డి.ఓ గారు మాట్లాడుతూ చెరువుల ఆక్రమణలపై చర్యలు నడుస్తున్నాయని,త్వరలోనే యఫ్.టీ.యల్ బఫర్ జోన్లను నిర్ధారించి ప్రజా ఉపయోగ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యం.ఏ.జబ్బార్, యస్. కే. మీరాసాహెబ్,ఖానాపురం హవేలీ కార్యదర్శి దొంగల.తిరుపతిరావు,త్రి టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీను,రఘునాథపాలెం మండల కార్యదర్శి యస్.నవీన్ రెడ్డి, వన్ టౌన్ కార్యదర్శి షేక్. నాగుల్ మీరా నాయకులు పడిగల.నాగేశ్వరరావు,కుసుపూడి.మధు,తిపర్తి.వినోద్ గుమ్మడి.భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో భారతదేశమొట్టమొదటి విద్యాశాఖ మంత్రి 67 వ వర్ధంతి వేడుకలు





అక్షర విజేత ఖమ్మం టౌన్ :

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ 67 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించనైనది, మొదట మౌలానా చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ అసలు పేరు "మొహియుద్దిన్ అహ్మద్" అబుల్ కలాం అనేది వారి బిరుదుఅని, ఆజాద్ వారి కులం పేరని , వారి పేరు మౌలానా అబుల్ కలాం ఆజాద్ గా మారిందని , వారు స్వాతంత్ర్య పోరాట వీరులలో ఒకరని, బహుభాషా పండితులని , వారు విద్యాశాఖా మాత్యులుగా 11 సంవత్సరములు పని చేశారని, వారు విద్యాభివృద్ధికి చేసిన సేవలు మరువరానివని అని వారు చూపిన బాటలో పయనించడమే మనం వారికిచ్చే ఘన నివాళులు అని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, బోయిన వేణు, కార్పొరేటర్లు పల్లెబోయిన భారతిచంద్రం, మదూరి ప్రసాద్, చామకూరి వెంకటనారాయన,నగర ఓబీసీ ,ఇంటుక్ ,స్టీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నరాల నరేష్, దేవత్ శంకర్ నాయక్, ఫజల్, జహీర్ భాయ్, సంపటం నరసింహరావు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల అంజనీకుమార్, భూక్యా సురేష్ నాయక్, గడ్డం వెంకటయ్య, పర్వత శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోజెడ్ల సత్యనారాయణ,ఆత్మ కమిటీ డైరెక్టర్ తూములూరి లక్ష్మీనరసింహారావు, బండి నాగేశ్వరరావు, కిలారి వెంకటరమణ,పుల్లారావు, పాషా, మొహిద్దిన్, యాస శ్రీశైలం, కలిమెల భద్రయ్య, ఉరుకొండ చంద్రిక, భవాని, లక్ష్మి, చల్లా ప్రతిభారెడ్డి, రమాదేవి, జ్యోతి, మదూరి సైదారావు, ఫరీద్ ఖాద్రి, నారపోగు సుదర్శన్,బొమ్మ ఉదయ్, జాని, బచ్చలికూరి నాగరాజు, చారి తదితర నాయకులు పాల్గొన్నారు.

# లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం.







-నూతన చైర్మన్ గా దాయి నరేష్ యాదవ్ ప్రమాణం.
-ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

పోచారం శ్రీశ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం వైభవంగా నిర్వహించడం జరిగింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరై నూతన కమిటీ చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ భూమిని పరిరక్షించి ఎండోమెంట్ కి అప్పగిస్తామని, గుడికి కావలసిన రోడ్డు కూడా అతి త్వరలో వేస్తామని, గుడి అభివృద్ధికి కావలసిన ఏర్పాట్లు చేస్తామని పోచారం, కర్నగూడ గ్రామస్తులకు అందుబాటులోకి తెస్తామన్నారు. అనంతరం ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజు మాట్లాడుతూ పోచారం గ్రామంలో యువత మంచి ఆదర్శభావాలతో కలిసిమెలిసి ఉండాలని, ఎలాంటి గొడవలు తప్పుడు పోకడలకు వెళ్లొద్దని, ముఖ్యంగా గంజాయి, బెట్టింగ్స్, ఆన్లైన్ గేమ్స్, ఓటీపీలు చెప్పడం లాంటివి చేయరాదని, రూపాయి పెట్టండి పది రూపాయలు తీసుకోండి అని ఆన్లైన్లో వచ్చే మెసేజ్లకు స్పందించవద్దని, చిన్నపిల్లలకు ముఖ్యంగా సెల్ ఫోన్స్ ఇవ్వకు రాదని, పిల్లలకు సంగీతం, అవుట్ డోర్ గేమ్స్ లాంటివి నేర్పించాలని అన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయితే వెంటనే 1930కు కాల్ చేయాలని, వాహనదారులు వాహనాలు నరిపేటప్పుడు హెల్మెట్ వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దాయి నరేష్ యాదవ్, డైరెక్టర్లుగా నల్లబోలు రంగారెడ్డి, పుల్లకంటి వెంకటరామ్ రెడ్డి, కాటన్ కృష్ణ గౌడ్, పంది సుశీల మహేందర్, ఆలయ పంతులు వంగెపురం కృష్ణమాచారి ఆలయ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ మత్తు పానీయాలపై ఉక్కుపాదం మోపుదాం.

-యువత, విద్యార్థులు ఇలాంటి చెడు అలవాట్ల పట్ల దూరంగా ఉండాలి.
-యువత విద్యార్థులకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పిలుపు.




అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

అబ్దుల్లాపూర్ మెట్ మండలం పరిధిలోని బ్రిలియంట్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఉదయం నిర్వహించిన "డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ" కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డ్రగ్స్ నిర్మూలనపై ప్రత్యేక చర్యలు చేపట్టామని అన్నారు. డ్రగ్స్ మత్తు పానీయాల వాడకంపై కఠిన మైన చర్యలు చేపట్టాలని పోలీస్ శాఖకి పూర్తి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. డ్రగ్స్ బారిన పడి యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. ఒకసారి జీవితం ఆగమైతే తిరిగి రాదని, గత ప్రభుత్వం నిర్వాకం వల్ల డ్రగ్స్ గ్రామాల్లోకి పాకిందని, గత ప్రభుత్వ పెద్దలు ప్రోత్సహించారని గుర్తు చేశారు. గ్రామాల్లో యువత విద్యార్థులు ఇలాంటి మాదక ద్రవ్యాలపై వ్యతిరేకంగా చేపట్టాలని అన్నారు.

## వృద్ధులకు నిరుపేద కుటుంబాలకు సీబీఎఫ్ చేయూత





అక్షర విజేత తిరుమలాయపాలెం :

తిరుమలాయపాలెం మండలం పాపాయి గూడెం గ్రామం లో చేగువేరా భూపతి ఫౌండేషన్ (సీబీఫ్ ) ఆధ్వర్యంలో వృద్ధాప్యంలో ఒంటరిగా ఉంటున్న నిరుపేదల కుటుంబాలకు, యశోద, రాజమని,



ఈశ్వరి ఈ మూడు కుటుంబాలకు రెండు నెలలకు సరిపడా బియ్యంతో పాటు నిత్యవసర వస్తువులు సీబీఫ్ చైర్మన్ జి. చంద్రశేఖర్ (9704965443) పంపిణీ చేయడం జరిగినది. ఇలాంటి నిరుపేదలను ఇప్పటివరకు 661 కుటుంబాలకు సహాయం అందించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ మనిషిని మనిషిగా ఏమి ఆశించకుండా నిస్వార్ధముగా ప్రేమించడమే సీబీఫ్ యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు.. ఈ కార్యక్రమములో సీబీఫ్ సభ్యులు గంట భీమయ్య, జి.సుధాకర్ కొండ సందీప్ జి.రాధిక, %వా%.రామారావు, ఊరి స్థానికులు ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ నియోజకవర్గం డిండిన పోలీస్ స్టేషన్ సందర్శించిన ఎస్పీ...



అక్షరవిజేత, దేవరకొండ ప్రతినిధి

డిండి పోలీస్ స్టేషన్ను ఎస్పీ శరత్ చంద్ర పవార్ శనివారం సందర్శించారు.మీట్ యువర్ ఎస్పీ కార్యక్రమంలో భాగంగా బాధితుల నుంచి స్వయంగా ఫిర్యాదులు స్వీకరించారు. పోలీసులు ప్రజలతో మమేకమై బాధితులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏఎస్పి మౌనిక, సీఐ సురేశ్, ఎస్ఐ రాజు, సిబ్బంది రాజునాయక్ పాల్గొన్నారు.

## తెలంగాణ ఎమ్మెల్సీ అభ్యర్థి నర్సిరెడ్డి గెలుపునకై ప్రచారం.

అక్షరవిజేత, దేవరకొండ ప్రతినిధి



దేవరకొండ మండలంలో వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ యూటీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి నర్సిరెడ్డి గెలుపుకోసం శనివారం ప్రచారం నిర్వహించారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. అసంబద్ధంగా ఉన్న గురుకుల పాఠశాలల పని వేళలు మార్చడానికి యూటీఎఫ్ పోరాడుతోందని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత కల్పించాలని ప్రచారం చేశారు.

## శ్రీ సరస్వతీ విద్యా నిల యంకు పూర్వ విద్యార్థి చేయూత



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

తాను చదువుకున్న పాఠశాలకు సేవలందించాలని దుర్భధంతో 15 వేల రూపాయల విలువగల కార్యాలయ సామాగ్రి, టేబుల్స్, కుర్చీలను వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ మిరియాల సుధాకర్ సందర్శన సందర్భంగా ఈ సామాగ్రిని శ్రీ సరస్వతీ విద్యా నిలయం యాజమాన్య కమిటీ సెక్రటరీ వెంకట్ రెడ్డి ఉపాధ్యక్షులు గుండా రమేష్ తదితర కమిటీ సభ్యులకు ఎన్నారై వాసవి క్లబ్ అధ్యక్షుడు ఉప్పల రవి బహుకరించారు. ఈ సందర్భంగా యాజమాన్య కార్య దర్శి వెంకటరెడ్డి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి నాణ్యమైన విద్యను అందించేందుకు పూర్వ విద్యార్థులు సహకారం అందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ అభివృద్ధి సభ్యులు పీవీ లక్ష్మీనారాయణ, డాక్టర్ దండ మురళీధర్ రెడ్డి, వాసవి క్లబ్ జిల్లా అధికారులు కృష్ణ, జోనల్ ధికారి తల్లాడ శ్రీనివాస్ గజ్జల వెంకటరెడ్డి క్లబ్ సభ్యులు తదితరులు హాజరైనారు.

## శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువ సాగు నీటిని పెన్ పహాడ్ మునగాల మండలాలకు అందించాలి

### -నెమ్మాది వేంకటేశ్వర్లు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులులిలి



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

యాసంగి సాగు కు శ్రీరామ్ సాగర్ కాలువ ద్వారా విడుదల అయిన నీటిని చివరి ఆయకట్టు కింద ఉన్న పెన్ పహాడ్ మునగాల మండలాలకు సుమారు 20 వేలు ఎకరాలకు సకాలం లో నీటిని అందించడం లో ఇరిగేషన్ అధికారులు పూర్తిగా విఫలం కావడం వల్ల పెన్ పహాడ్ మునగాల మండలాలకు చెందిన రైతాంగం తీవ్రంగా నష్ట పోతున్నారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వేంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు...శనివారం నాడు పెన్ పహాడ్ మునగాల మండలాలకు చెందిన కొన్నీ గ్రామాలకు చెందిన రైతులు గత వారం రోజులు నుండీ కంటికి నిద్ర లేకుండా రాత్రులు కాపలా కాస్తున్న కానీ అత్మ కూరు మండలం కోటి నాయక్ తండ దగ్గర, చివ్మెలా మండలము కాశీమ్ పేట్ దగ్గర ఉన్న పెద్ద కాలువ దగ్గరా నీటిని క్రిందికి రాకుండా ఆయా గ్రామాల్లోని రైతులు తూములు మూసి వేస్తున్నారని దీంతో నీటిసరఫరా కాకుండా అడ్డుకుంటున్నారని నెమ్మాది వాపోయారు...ఎండిపోతున్న పంటకు ప్రతీ ఎకరానికి 25 వేల నష్ట పరిహారం ఇవ్వాలని, నీటి సరఫరాను అందించడం లో నిర్లక్ష్యం వయిస్తున్న ఇరిగేషన్ అధికారులపై చర్యలు తీసుకోవాలని నెమ్మాది డిమాండు చేశారు.అనంతరం జాయింట్ కలెక్టర్ డాక్టరు రాంబాబు ఇరిగేషన్ శాఖ ఎస్ ఈ వినతి పత్రం అందజేశారు.. ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు నెమ్మాది ఫీరయ్య, నెలమర్రీ మాజీ ఎంపీటీసీ సభ్యులు శివాజీ, లాల్, రాములు, గోపి,సుధాకర్, గుర్రం వెంకట రెడ్డి, రవి, సీతారాం నాయక్, గాంధీ, చంద్రు, అమ్రోజీ,వెంకన్న,తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధన ఉండాలి

### -ఎంఈఓ బచ్చలి సత్తయ్య



**అక్షర విజేత కొండపాక**

విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో సులభమైన పద్ధతుల్లో బోధన చేయాలని కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు. మండలంలోని కొనాయిపల్లి, వడ్డెర కాలనీ, హనుమాన్ నగర్, మాత్ పల్లి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. బోధన అభ్యసన పరికరాలతో విద్యార్థులకు అర్థమయ్యేలా బోధిస్తూ వారిలోని సృజనాత్మకతను వెలికితీయాలన్నారు. చదవడం రాయడంతో పాటు చదువుకున్న అంశాన్ని అర్థం చేసుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.



# వనపర్తి నియోజకవర్గం అభివృద్ధికి పూర్తి సహకారం.!

### -ప్రజా ఉపయోగ పనులపై అధికారులు దృష్టి సారించాలి.
### -నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడే ఎమ్మెల్యే మేఘారెడ్డి
### -వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**

వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి తాను ఎల్లవేళల సహకరిస్తానని,అధికారులు ప్రజా ఉపయోగపరమైన పనులపై దృష్టి సారించి పనుల్లో వేగవంతం పెంచాలని, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి కష్టపడే తత్వం గల వ్యక్తి ఉన్నాడని ఆయన ప్రతిపాదించిన ప్రతి పనిని తాము ఆమోదించి మంజూరు చేసే విధంగా కృషి చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.శనివారం వనపర్తి నియోజకవర్గం పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో నూతనంగా నిర్మించే ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రా నిర్మాణానికి, వ్యవసాయ శాఖ మంత్రితోపాటు టూరిజం శాఖ మాత్యులుజూపల్లి కృష్ణారావు , ఎంపీ మల్లు రవి తో కలిసి శాసనసభ్యులు మేఘారెడ్డి భూమి పూజ చేశారూ అనంతరం వెల్టూరు గ్రామ చేనేత కాలనీలోని ఉన్ని పారిశ్రామిక సంఘం ను వారు సందర్శించి చేనేత కార్మికులతో మాట్లాడారు, ఇక్కడ కార్మికులు తయారుచేసిన రగ్గులకు ఫినిషింగ్ కోసం హర్యానా వెళ్ళవలసి వస్తుందని ఆ ఫినిషింగ్ యూనిట్ను తమకు మంజూరు చేయవలసిందిగా శాసనసభ్యులు మేఘారెడ్డి మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లారు అందుకు ఆయన సానుకులంగా స్పందించారు. ఉన్ని చేనేత పరిశ్రమలో పనిచేసే కార్మికులకు పనికి తగ్గ వేతనం అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభిని మంత్రి ఆదేశించారూ.అనంతరం జాతీయ రహదారి బుర్రవాగు స్టేజి నుంచి మోజర్ల గ్రామానికి వెళ్లే రహదారిలో నిర్మించే బ్రిడ్జిల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు.పెద్దమందడి మండలంలో నిర్మించే 10వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపనలు చేశారు.

# పామాయిల్ సాగు దేశల ఎగుమతి స్థాయికి ఎదగాలి.





### -అత్యధిక పామాయిల్ సాగుని పెంచాలి.
### -పాయిల్ ఫ్యాక్టరీకి భూమి పూజ.
### -రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

వనపర్తి జిల్లా దేశంలో ఉన్న మంచి నూనె కొరతను అధిగమించి ఇతర దేశాలకు ఎగుమతి చేసేస్తాయికి ఎదిగేందుకు అత్యధికంగా పామాయిల్ సాగుని పెంచాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.శనివారం రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి వనపర్తి జిల్లాలో పర్యటించి దేవరకద్ర నియోజకవర్గంలోని సంకిరెడ్డి పల్లి గ్రామంలో ప్రీయునిక్ సంస్థ ద్వారా నిర్మించనున్న పాయిల్ ఫ్యాక్టరీకి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పామాయిల్ రైతులతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ భారత దేశంలో ప్రజలకు అవసరమైన మేరకు వంట నూనె ఉత్పత్తి లేకపోవడం వల్ల ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నామని తద్వారా మన ఫారెన్ నిల్వలు ఇతర దేశాలకు చెల్లించడం జరుగుతుందన్నారు. దేశంలో వంతనునెల లోటు భర్తీ చేయాలంటే 70 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు చేయాల్సిన అవసరం ఉందన్నారు. తక్కువ పెట్టుబడి తో అత్యధిక లాభం పొందే పంట పామాయిల్ పంట మాత్రమే అని అన్నారు. పామాయిల్ సాగుకు ప్రభుత్వం ద్వారా ఎకరాకు 51 వేల సబ్సిడీ ఇస్తుందన్నారు. మొక్కల పంపిణితో మొదలుకొని డ్రిప్, 4 సంవత్సరాల వరకు అంతర్ పంట సబ్సిడీ కింది ఎకరాకు 4200 రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. ఆయిల్ పామ్ కంపెనీ వారు రైతులతో ఒప్పందం చేసుకుని పంట చేతికి వచ్చాక నేరుగా కంపెనీ వారే కొనుగోలు చేసుకుంటారని చెప్పారు. ప్రస్తుతం పామాయిల్ గెలలు మార్కెట్ లో టన్నుకు 20,487 రూపాయల ధర పలుకుతుందనీ త్వరలోనే 25 వేలకు చేరుకుంటుందని తెలియజేశారు. ఇప్పుడు భూమి పూజ చేస్తున్న పామాయిల్ కంపెనీ. ఆగష్టు 15 నాటికి ప్రారంభోత్సవం చేస్తామని అదేవిధంగా బీచ్ పల్లి వద్ద ఉన్న వేరు సెనగ ఆయిల్ కంపెనీని మరమ్మతులు చేసి పామాయిల్ కంపెనీగా ఇదే సంవత్సరంలో ప్రారంభించుకుంటామని భరోసా ఇచ్చారు. రైతులు రాష్ట్రంలో అత్యధికంగా పామాయిల్ సాగు చేపట్టాలని రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల్లో పామాయిల్ తోట సాగు చేయించి ప్రతి జిల్లాకు ఒక పామాయిల్ కంపెనీ స్థాపించడం ప్రభుత్వ లక్ష్యంగా ప్రకటించారు. రైతులు పంట మార్పిడి వైపు అలోంచించాలని వనపర్తి జిల్లాలో 11 వేల ఎకరాల్లో సాగుకు లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. పామాయిల్ సాగులో భారత దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలబడాలని తెలిపారు. దేవరకద్ర శాసన సభ్యులు, వనపర్తి శాసన సభ్యులు అడిగిన అన్ని అభివృద్ధి పనులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. సంకిరెడ్డి పల్లి గ్రామ ప్రజలకు పామాయిల్ కంపెనీ వల్ల ఎలాంటి నష్టం జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని, అవసరం అయి వారు కోరుకుంటే ఇక్కడి నుంచి తరలించడానికి సైతం వెనూకాడమని హామి ఇచ్చారు.ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లా ప్రజలు ఎన్నో రోజుల నుంచి ఎదురుచూస్తున్న పామాయిల్ కంపెనీ ఎట్టకేలకు ఈరోజు భూమి పూజ చేసుకోవడం జరిగిందని, త్వరలోనే నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రీయునిక్ సంస్థను కోరారు. జిల్లాలో ఇది వరకే సాగు చేసిన పంటకు గెలలు కోతకు వస్తున్నాయని, వాటిని కోసిన 24 గంటల్లో అయిల్ గా మార్చాల్సి ఉంటుందని లేనియెడల అది పనికిరాకుండా పోతుందన్నారు. భారత దేశం వంటనూనెలు, పప్పు దినుసుల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. వేరుశెనగ హెక్టారులో తీసిన వేరుశెనగ నుండి వంట నూనె 0.4 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అయితే పామాయిల్ గెల నుంచి హెక్టారుకు 4 మెట్రిక్ టన్నుల వంట నూనె ఉత్పత్తి అవుతుందన్నారు. పామాయిల్ సాగు వల్ల సంవత్సరానికి ఎకరాకు 1.5 లక్షల ఆదాయం వస్తుందని తెలియజేశారు.నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు బిడ్డ అని, బడుగు బలహీన వర్గాలు, రైతుల సమస్యలు తన సమస్యలు గా భావించి పరిష్కరిస్తున్నారని అన్నారు. ఇంటింటి సర్వే, కులగణన విజయవంతంగా పూర్తి చేసి ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు నెరవేర్చేందుకు కృషి చేస్తున్నారన్నారు.స్థానిక శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ సంకిరెడ్డి పల్లిలో పామాయిల్ కంపెనీ ఏర్పాటు వల్ల పర్యావరణ హానికర వ్యర్థాలు లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. సహకార సంఘాల అధ్యక్షులు పదవీకాలం మరో 6 నెలలు పొడిగించినందున ధన్యవాదాలు తెలిపారు. భుత్పూర్ అడ్డాకుల మధ్య మరో మార్కెట్ యార్డు మంజూరు చేయాలని, దేవరకద్ర నియోజకవర్గంలో మరో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాం ను మంజూరు చేయాలని మంత్రిని కోరారు. మండలాల్లో వ్యవసాయ అధికారులకు కార్యాలయాల కొరత ఉందని వాటిని మంజూరు చేయాలని, రైతులకు వ్యవసాయ పనిముట్లు మంజూరు చేయాలని కోరారు. ఆయిల్ పామ్ కంపెనిలో పనిచేసేందుకు ఈప్రాంత ప్రజలకే ఉద్యోగ అవకాశం కల్పించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 1680 మంది రైతులు 5500 ఎకరాల్లో పామాయిల్ సాగు చేస్తున్నారని, త్వరలో 10 వేల ఎకరాలకు సాగు విస్తీర్ణం పెంచే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఉద్యానవన శాఖలో సిబ్బంది కొరత ఉందని వాటిని భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మూడు వంతెనల నిర్మాణానికి అనుమతులు తీసుకున్నామని, జిల్లాలో వేరు సెనగ సాగు ఎక్కువగా ఉన్నందున పెద్ద మందడి మండలంలో వేరు శెనగ పరిశోధన కేంద్రం మంజూరు చేయాల్సిందిగా మంత్రిని కోరారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, ఉద్యాన వన శాఖ మేనేజింగ్ డైరెక్టర్ యాస్మిన్ బాషా, డి.సి.సి.బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, ఆయిల్ ఫెడ్ చైర్మన్ రాఘవ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సైతం మాట్లాడారు. అంతకు ముందు పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఉప వైద్య కేంద్ర భవనం, మోజర్ల గ్రామ పంచాయతీ పరిధిలో రూ. 8.38 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన వ్యవసాయ గోదాముల సముదాయానికి శంఖుస్థాపన చేశారు. అదేవిధంగా పెబ్బరులో రూ. 5.50 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న మరో వ్యవసాయ గోదాము 5000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగినది, రూ. 44 లక్షల వ్యయంతో వ్యవసాయ కార్యాలయ అదనపు భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు.అనంతరం గోపాల్ పేట మండలం బుద్దారం గండి ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామిని దర్శనం చేసుకున్నారు. అక్కడే గోపాల్ పేట మండలం పోల్కేపాడ్ గ్రామంలో వ్యవసాయ మార్కెట్ యార్డు, ఘనపూర్ మార్కెట్ యార్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. అదనపు కలక్టర్ రెవెన్యూ జి . వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం , వనపర్తి మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, దేవరకద్ర మార్కెట్ యార్డు చైర్మన్ ప్రశాంత్, పి. ఏ.సి.ఎస్ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంజన్నకు వెండి తమలపాకుల హారం

అక్షర విజేత మల్యాల కొండగట్టు



తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామికి శనివారం కరీంనగర్ కు చెందిన సునీత వెంకటేష్ దంపతులు కుటుంబ సమేతంగా దర్శించుకుని 11 వెండి తమలపాకుల (60 గ్రాములు)ప్రత్యేకంగా తయారు చేయించిన హారాన్ని కానుకగా సమర్పించారు.ఆలయ అర్చకులు హారాన్ని స్వామివారి పాదాల చెంత పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి అందజేశారు సునీత వెంకటేష్ దంపతులు ఆ వెండి హారాన్ని ఆలయంలోని ప్రధాన హుండీలో వేసి స్వామి వారికి కానుకను సమర్పించారు.



# విద్యార్థులపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఉపాధ్యాయుడు దేవయ్య

**-ఫిర్యాదు చేసిన విద్యార్థినిల తల్లిదండ్రులు**

**-ఉపాధ్యాయుడిపై ఫోక్సో కేసు నమోదు**



అక్షర విజేత కొండపాక




విద్యాబుద్ధులు నేర్పి ఉన్నతులుగా తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న ఓ ప్రబుద్ధుడు విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. సదరు ఉపాధ్యాయుడి వేధింపులు భరించలేని విద్యార్థినులు వారి తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయునికి విషయాన్ని తెలిపారు. వివరాల్లోకి వెళ్తే కొండపాక మండలం ఖమ్మం పల్లి ఉన్నత పాఠశాలలో బయో సైన్స్ స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న దేవయ్య పాఠశాలల్లోని కొంతమంది విద్యార్థులను ప్రాక్టికల్స్ పేరుతో సైన్స్ ల్యాబ్ లోకి తీసుకెళ్లి విద్యార్థినులపై అసభ్యకర ప్రవర్తనతో పాటు లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడు. ఈ తతంగం గత కొంతకాలంగా సాగుతుంది .సదరు ఉపాధ్యాయుని వేధింపులు భరించలేని కొంతమంది విద్యార్థులు శుక్రవారం పాఠశాలప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శనివారం జిల్లా విద్యాశాఖ అధికారికి సమాచారం ఇచ్చాడు. శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాఠశాలకు చేరుకొని ఉపాధ్యాయులను నిలదీశారు . సమాచారం అందుకున్న త్రీ టౌన్ సిఐ విద్యాసాగర్ పాఠశాలకు చేరుకొని ప్రాథమిక విచారణ చేశారు. మహిళా పోలీస్ స్టేషన్ సీఐ దుర్గా విద్యార్థినిలతో ప్రత్యేకంగా మాట్లాడి సమాచారాన్ని సేకరించింది. ఈ సందర్భంగా సిఐ విద్యాసాగర్ మాట్లాడుతూ విద్యార్థినిల తల్లిదండ్రుల నుంచి ఫిర్యాదు తీసుకున్నట్టు సీఐ తెలిపాడు ఫోక్సో కింద కేసు నమోదు చేసే విచారణ చేపట్టినట్టు తెలిపాడు. ఈ విషయం బయట పడడంతో ఉపాధ్యాయుడు దేవయ్య మూడు రోజుల నుంచి సెలవులో ఉన్నాడు.




## విద్యార్థులేఉపాధ్యాయులుగా పాఠాలు బోధించిన వేళ



అక్షర విజేత కొండపాక

కొండపాక మండలం దుద్దెడ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు శనివారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. ప్రధానోపాధ్యాయురాలిగా తేలు రోషిని, డీఈవో గుర్రాల భార్గవి, ఉప విద్యాధికారిగా మహమ్మద్ షాకీర్ గా, ఎంఈఓ తేలు భావన, మండల నోడల్ ఆఫీసర్ టి రాజు, మిగతా 30 మంది విద్యార్థులంతా సబ్జెక్టు టీచర్స్ గా వ్యవహరించారు. బోధనా అనంతరం పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పి. యాదగిరి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులంతా తమ అనుభవాలను వ్యక్తం చేశారు . అనంతరం ప్రధానోపాధ్యాయులు యాదగిరి మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులంతా వివిధ రంగాల్లో స్థిరపడి సమాజానికి ఉపయోగపడాలన్నారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు.ఆయా సబ్జెక్టులను చక్కగా బోధించిన ఎం. కీర్తన, రిజ్వానా, సిహెచ్ సాగర్, డి. మనోజ్, టీ. నిఖిత, , సిహెచ్ వైష్ణవి, జే అశ్విత లకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జే రజిని, ఎం.కిరణ్మయి, టీ.యాదగిరి, ఎన్.తిరుమల రెడ్డి, ఎం.భారతి , ఏసుమనీ, ఆర్.ఉమారాని, శ్రీదేవి,మంజుల, ఎస్ ఉమారని, జి.రజిని,అనిల్, విజయ లక్ష్మి, భాగ్య లక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.





# సూర్యాపేటలోని ప్రతి ఇంట్లో ఆరిఫ్ పనితనం కనిపిస్తుంది..





**-లాభాపేక్ష లేకుండా సమాజ సేవ చేసే వ్యక్తి అరిఫ్..**

**-వినియోగదారుల అభివృద్ధికి తగినట్లుగా స్టీల్ రైలింగ్ ఇండస్ట్రీని ప్రారంభించడం అభినందనీయం..**

**-ఆరిఫ్ స్టీల్ ఇండస్ట్రీని ప్రారంభించిన ఎఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి..**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రతి ఇంట్లో స్టీల్ రైలింగ్ డిజైనింగ్ లో ఆరిఫ్ పనితనం కనిపిస్తుందని ఎఐసి సి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డిలు అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ సమీపంలో ఏర్పాటు చేసిన ఆరిఫ్ మెటల్ అండ్ స్టీల్ ఫ్యాబ్రికేషన్ వర్క్స్ ఇండస్ట్రీని ప్రారంభించి మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం బజార్ కు చెందిన ఆరిఫ్ జీవితంలో ఎంతో కష్టపడి ఈ స్థాయికి రావడంతో పాటు తనతో మరో వంద మందికి పని కల్పించనందుకు వారిని అభినందించారు. నమ్మకానికి నాణ్యతకు మారుపేరుగా 40 ఏళ్ల అనుభవంతో ఆరీఫ్ పనితీరు ఉంటుందని అన్నారు. తనకు వచ్చిన లాభంలో సగం పేద ప్రజల సేవకు వినియోగించడంలో ముందు భాగంలో ఉండడం హర్షనీయమన్నారు. మహానగరాలకు దీటుగా నివాసాలలో ఏర్పాటు చేసుకునే మెటల్, స్టీల్ ఫ్యాబ్రికేషన్ కు సంబంధించి అధునాతన డిజైన్లతో నూతన ఇండస్ట్రీని ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందని పట్టణ ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు పోలగాని బాలు గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, ఆరిఫ్ స్టీల్ ఇండస్ట్రియల్ నిర్వాహకులు ఆరిపోద్దిన్, ఆర్గనైజర్ షేక్ అహ్మద్ అలీ, మీరా భాష, కమురుద్దీన్, దండ వెంకట్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రిటైర్డ్ ఎస్సై అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# బస్తీ దవాఖానా ప్రారంభించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.





**-ప్రైవేటు దవాఖానాలకు దీటుగా బస్తి దావకానాలు పనిచేయాలి... ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో, ఖానాపూర్ లో బస్తిదవాఖానా లను ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీ దవాఖానను ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా పనిచేయాలని అన్నారు. పేద ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ చేయటానికే బస్తీ దవాఖానలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. బస్తీ దావఖానాలలో ప్రజలకు వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని పేద ప్రజలకు మెరుగైన సేవలాందించాలన్నారు. ప్రజలందరూ బస్తీ దావఖనను ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మాజీ మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి, మాజీ వైస్ చైర్మన్, ఆకుల మమత నందు, ముత్యాల రాజశేఖర్ రావు, వైస్ చైర్మన్ మంగ జగన్, మంకాల కర్ణాకర్, దొంతరమోని రాజు, పంది శంకరయ్య, మున్సిపల్ కమిషనర్ రవీందర్ సాగర్, ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని జనగాం రాందాస్ మృతి

**-సంఘటన స్థలానికి చేరుకుని వారి కుటుంబానికి ఆర్థిక సహాయం ప్రగాఢ సానుభూతి తెలియజేసిన య లమందల జగదీష్**

అక్షర విజేత తిరుమలయపాలెం:

జనగాం రాందాస్ మరణ వార్త తెలిసిన వేంటనే నగర నాయి బ్రాహ్మణ సంఘం ఐక్య వేదిక అధ్యక్షుడు యలమందల జగదీష్.కార్యదర్శి. గుండ్లపల్లి శ్రీనివాస్ సంఘటన గురించి పోలీస్ అధికారులతో మాట్లాడి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని చెప్పి.రాందాస్ మృతదేహాన్ని పోస్టమార్టం అనంతరం వారి స్వగ్రామానికి తరంచేందుకు అంబులేన్స్ ను ఏర్పాటు చేసి రాందాస్ కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు.

**తిరుమలాయపాలెం మండలం**

మహ్మాదాపురం గ్రామనికి చెందిన జనగాం రాందాస్ వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద బార్బర్ షాపులో పనిముగించుకొని తన స్వగ్రామమైన మహ్మాదాపురం వెళుతుండగా రాత్రి సుమారు 10 గంటల సమయంలో తిరుమలాయపాలెం సమీపం కొక్కిరేణి క్రస్ రోడ్డు వద్ద



వరంగల్ వైపు నుండి ఖమ్మం వస్తున్న గుర్తు తెలియని వాహనం వేగంగా డికొట్టడంతో జనగాం రాందాస్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.విషయం తెలుసుకున్న నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్య వేదిక అధ్యక్షుడు యలమందల జగదీష్

కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాస్. నంద్యాల నరసింహారావు.సురబి సైదులు.శ్రీరాముల సైదులు .శ్రీపతి రామనాథం. శ్రీరాముల విజయ్ సురబి సందీప్.యలమందల శ్రీను.గొల్లపుడి.ఉపేందర్ రాందాస్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు.

# తాండూరులో ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మించాలని

**-ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన**

**-జిల్లా సీఐటియూ ప్రతినిధులు**

అక్షర విజేత, తాండూర్

వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలోని వందలాది పరిశ్రమ కర్మకారాలు ఉన్నాయి ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని వికారాబా జిల్లా సీఐటీయూ ప్రతినిధులు శనివారం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలోని వివిధ పరిశ్రమల నుంచి ప్రతినెల ఈఎస్ఐ ఆసుపత్రికి రూ.18 లక్షలు కార్మికులకు నుంచి జీతాలు ద్వారా అందిస్తున్నాయని ఈఎస్ఐ డిస్పన్సరీ లేక కార్మికులు అనారోగ్యంనికి గురవుతున్నారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఎమ్మెల్యే ఎదుట సీఐటీయూ ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈఎస్ఐ ఆసుపత్రి ఉంటే కార్మికులు అనారోగ్యానికి గురైనప్పుడు ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేసుకునేందుకు అవకాశం ఉంటుంది ప్రస్తుతం ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి అప్పులపాలు అవుతున్నారని వాపోయారు. ఇందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ త్వరలోనే కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఎమ్మెల్యేకు కలిసిన వారిలో జిల్లా



సీఐటీయూ నాయకులు శరణప్ప, రామకృష్ణ, రైతు సంఘాల నాయకులు మహిపాల్, కే శ్రీనివాస్, అనంతయ్య, ఇతరులు ఉన్నారు

# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

## -కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ .

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

పుట్టబోయేది ఆడబిడ్డ, మొగ బిడ్డ అని పరీక్షలు చేసి తెలుసుకొనినా, ఆడపిల్ల అని తెలుసుకుని అబార్షన్ చేసినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ హెచ్చరించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పిసిపియన్డిటి జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో గర్భధారణ పూర్వ మరియు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ ప్రక్రియ నిషేధ చట్టంపై సమీక్షించినారు. ఈ చట్టంపై అందరూ అధికారులు విస్తృతంగా జిల్లాల్లో అవగాహన కల్పించాలన్నారు. వైద్యశాఖ అధికారులు జిల్లాలో నిర్వహిస్తున్న అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లను విరి విరిగా తనిఖీ చేయాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో పాఠశాలలో కళాశాలలు, డిగ్రీ కళాశాలలో ,వైద్య కళాశాలలో మరియు కేజీబీవీ పాఠశాలలలో ఈ చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రజలు ఎక్కడైతే సమూహంగా ఉన్నచోట చట్టం యొక్క ప్రాముఖ్యత ప్రాధాన్యత పై ప్రచార సామాగ్రి కళాజాతతో ప్రచారం చేయాలన్నారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన అబార్షన్లు చేసిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం




జిల్లాలలో ఈ చట్టంపై నిర్వహిస్తున్న కార్యక్రమాలపై తీసుకున్న చర్యలపై వివరించినారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, డీస్పీ రవి,ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అనిత రాణి, డాక్టర్ నాజియా, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చంద్రశేఖర్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీశైలం, డాక్టర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఆటను స్పోర్టీవ్ గా తీసుకునిముందుకు వెళ్ళాలి





## -ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో రాజీవ్ ట్రోఫీ 17 వ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన డి.వై.ఎస్.ఓ. టీ.సునీల్ రెడ్డి.

అక్షర విజేత ఖమ్మం:

నేటి యువత చదువులో రాణిస్తూనే క్రికెట్ క్రీడలో కూడా సముచిత ప్రాధాన్యతను పొందుతూ...అంతర్జాతీయ స్థాయి గుర్తింపు కోసం కృషి చేసినపుడే ప్రత్యేక గుర్తింపు వస్తుందని తద్వారా క్రీడలకు ప్రాధాన్యత పెడుతుందని ఖమ్మం జిల్లా యువజన క్రీడల అధికారి టీ. సునీల్ రెడ్డి అన్నారు.. శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో రాజీవ్ మెమోరియల్ టోర్ణమె%శీ%ట్ 17 వ ట్రోఫీ పేరుతో కొనసాగుతున్న సీనియర్ క్రికెట్ క్రీడాకారుల మ్యాచ్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.. ప్రస్తుత గ్రామీణ క్రీడాకారులే రేపటి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చి దిద్దబడాలని ఆయన ఆకాంక్షించారు..భవిష్యత్ లో మన దేశం తరపున కూడా ఆడే విధంగా యువత కృషి చేయాలని వారు అభిలషించారు... ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాము చదువుకునే రోజుల్లో నుంచి నేటి వరకు తాము కూడా క్రీడా ప్రేమికులమేనని, యువత క్రికెట్, ఇతర జాతీయ స్తాయి క్రీడలలో చురుకుగా పాల్గొంటేనే అన్ని రంగాల్లోనూ రాణించవచ్చు అని వారు ఉద్ఘాటించారు. క్రీడాస్ఫూర్తితో ఆడుతూ..పలువురికి ఆదర్శంగా నిలువాలని కోరారు..

తొలుత ముఖ్యఅతిథులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు మహమ్మద్ మతీన్, జర్నలిస్ట్ జానిపాషా, సీనియర్ క్రీడాకారిణి అంజలిలు, పుష్పగుచ్ఛ%శీ% అందజేసి స్వాగతం పలికారు. గెలుపొందిన విజేతలకు బాబురావు జ్ఞాపకార్థంగా రూలింగ్ ట్రోఫీని అందజేయ బడుతుందని మతీన్ పేర్కొన్నారు.. తెల%శీ%గాణ జిల్లాల క్రికెట్ అసోసియేషన్ సౌజన్యంతో జరిగే టోర్నమెంట్ కు నిర్వాహకులు మహమ్మద్ మతీన్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈమేరకు నిర్వాహకులు మతీన్ ముఖ్య అతిథులకు, వాలీబాల్ కోచ్ అక్బర్ అలి, సురేష్ ఎవరంటే స్కేటింగ్ కోచ్ సురేష్, బాస్కెట్ బాల్ కోచ్ చందు, పాల్గొనగా, డాక్టర్ ప్రవీణ్ కుమార్, బిల్డర్ చావా రాము, వి.సీద్దు, సీనియర్ క్రీడాకారిణి అంజలిలు టోర్నమెంట్ కు సహకరించారని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. ఈకార్యక్రమంలో వి.సిద్దు, శోభన్, ఇబ్రహీం వెంకటేష్, సతీష్ , నరసింహారావు, ఇబ్రహీం, వెంకటేష్, యువ అ%శీ%పైర్లు తదితరులు పాల్గొన్నారు..



### -క్రీడా పోటీల వివరాలు-

శనివారం జరిగిన సెమీఫైనల్ మ్యాచ్ లో తొలి సెమీఫైనల్ లో ఖమ్మం అర్బన్ వర్సెస్ కల్లూరు జట్ల తలపడగా.కల్లూరు జట్టు పై ఖమ్మం అర్బన్ జట్టు 7 వికెట్ల నష్టానికి 125 పరుగులు చేసి విజయం సాధించి ఫైనల్ కు చేరుకుంది. రెండవ సెమీఫైనల్ మ్యాచ్ నేలకొండపల్లి వర్సెస్ మణుగూరు జట్ల తలపడగ మణుగూరు జట్టు పై నేలకొండపల్లి జట్టు 116 పరుగులు చేసి 7 వికెట్ల తేడాతో విజయం సాధించి ఫైనల్ కు చేరుకుంది.మొదట మ్యాచ్ ఖమ్మం జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది.బ్యాటర్లు రాజ్ కుమార్ (30),అనిల్(25),రామకృష్ణ(18) పరుగులు చేశారు.కల్లూరు బౌలర్లు నరసింహారావు 2,సాయిమాధవ్,అశోక్, అఖిల్,రమేష్ తలా ఒక వికెట్ తీసుకున్నారు. తరువాత బ్యాటింగ్ కు దిగిన తల్లాడ టీమ్ 16 ఓవర్లలో 82 పరుగులు చేసి ఓటమి పాలైనారు. బ్యాటర్ షానవాజ్ 30 పరుగులు చేశారు .ఖమ్మం అర్బన్ బౌలర్లు రామకృష్ణ 2,నవీన్ 2 , అశ్రాఫ్ 2 వికెట్లు తీసుకున్నారు.నవీన్ బెస్ట్ బౌలర్ గా నిలిచారు .రెండవ మ్యాచ్ లో టాస్ గెలిచిన మణుగూరు జట్టు మొదట బ్యాటింగ్ ఎంచుకొని 16 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 114 పరుగులు చేసింది .బ్యాటర్లు సాగర్ 36,ఇమ్రాన్ 13 పరుగులు చేశారు.నేలకొండపల్లి బౌలర్లు వెంకటేష్ 2,శ్రీను ,తిలక్ కిషోర్,కిషోర్ తలా ఒక వికెట్ తీసుకున్నారు.తరువాత బ్యాటింగ్ చేసిన నేలకొండపల్లి జట్టు 12.1 ఓవర్లలో 116 పరుగులు చేసి 7 వికెట్ల తేడాతో విజయం సాధించి ఫైనల్ కు చేరుకుంది.బ్యాటర్లు అశోక్ 58 , చంద్రకాంత్ 41 పరుగులు చేశారు .మణుగూరు బౌలర్ ఇమ్రాన్ 3 వికెట్లు తీసుకున్నారు. ఫైనల్ కు చేరుకున్న ఖమ్మం అర్బన్, నేలకొండపల్లి జట్లు.

# తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ఖమ్మం పోలీసుల విజ్ఞప్తి

## - ఎంఏ రహమాన్, ఏసిపి వైరా, ఖమ్మం కమిషనరేట్.

అక్షర విజేత ఖమ్మం :

తేది12 ఫిబ్రవరి 2025 న మధ్యాహ్నం 12.00 గంటల సమయంలో, వైరా పట్టణంలో ఒంటరిగా ఇంట్లో ఉన్న ఒక వృద్ధ ఆడ మనిషి ఇంట్లో ఒంటరిగా ఉండగా నలుగురు గుర్తుతెలియని వ్యక్తులు, తెలుపు రంగు స్విఫ్ట్ డిజైర్ కార్ (పెట్రోల్ వెర్షన్) లో వచ్చి, అట్టి నలుగురులో ఒక వ్యక్తి పోలీస్ యూనిఫామ్ ధరించి, సర్వే గురించి వచ్చిన వారిలా ఆమెతో మాట్లాడి, ఆమెను ఇంట్లోకి నెట్టివేసి కాళ్లు, చేతులు, నోరును ప్లాస్టర్ తో చుట్టి కట్టివేసి ఇంట్లో ఉన్నటువంటి బంగారు, వెండి ఆభరణములు మరియు నగదు దోచుకొని పారిపోయినారు. అట్టి కేసు దర్యాప్తులో భాగంగా నలుగురు దుండగుల ఫోటోలు గుర్తించడం జరిగింది. అట్టి దొంగల ఫోటోలు మరియు వాళ్ళు ఉపయోగించిన కారు ఫోటోలు చూసి ఎవరైనా గుర్తించిన







%డ% వారికి సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసిన క్రింది ఫోన్ నెంబర్ లకు సమాచారం అందించగలరు. సమాచారం అందించినవారికి తగిన పారితోషికం ఇవ్వబడును. అదేవిధంగా వారి వివరాలు గోప్యంగా ఉంచబడును.

ఫోన్ నెంబర్లు:

1.ఏసీపీ వైరా , -8712659146.
2. సీఐ వై రా - 8712659147
3. ఎస్ హెచ్ ఓ వైరా - 8712659148

# విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి






అక్షర విజేత దేవరకద్ర

విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఏ ఎం ఓ దుంకుడు శ్రీనివాస్, ఎంఈఓ బలరాం ప్రధానోపాధ్యాయురాలు కవిత విద్యార్థులకు సూచించారు. శనివారం మండలంలోని పెద్ద రాజమూర్ గ్రామంలోని పాఠశాలలో వార్షికోత్సవ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలన్నారు. ప్రణాళికబద్ధంగా చదివితే లక్ష్యాన్ని సాధించవచ్చు అన్నారు. అనంతరం పాఠశాల పూర్వ గురువు కృష్ణయ్యను పాఠశాల పూర్వ విద్యార్థులు శాలువతో సన్మానించి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు చేసిన నృత్యాలు నాటక ప్రదర్శన కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకర్, వెంకటేష్ గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.




# ఆలయ పునర్నిర్మానానికి విరాళం అందజేత



అక్షర విజేత దేవరకద్ర

దేవరకద్ర పట్టణ ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవస్థానం శివాలయం గర్భగుడి శిఖరం పునర్నిర్మాణం కోసం పట్టణానికి చెందిన ఆకుతోట ఆనంద్ కుటుంబ సభ్యులు తన తండ్రి ఆకుతోట కృష్ణయ్య జ్ఞాపకార్థకం రూ. 51116 విరాళం అందజేశారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆకుతోట ఆనంద్ కుటుంబ సభ్యులను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బీచ్ నర్సింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు లక్ష్మీకాంత్ రెడ్డి, నాయకులు శ్రీకాంత్ యాదవ్ గోవర్ధన్ రెడ్డి కెవి రాజు భాస్కర్ అర్చకులు నాగరాజు పాల్గొన్నారు.

# ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్...




అక్షరవిజేత, దేవరకొండ ప్రతినిధి

ఎస్ఎల్బీసీ టన్నెల్, స్కీంలో భాగంగా శ్రీశైలం నుంచి దేవరకొండ వైపు వెళ్లే టన్నెల్ 14కిలోమీటర్ ఇన్లేట్ వద్ద (దోమలపెంట దగ్గర) సి పేజ్ ను పూడ్చివేసిన కాంక్రీట్ సెగ్మెంట్ స్లిప్ అవడంవల్ల జరిగిన ప్రమాదంపై బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రముఖ వ్యాపారవేత్త చన్నా లక్ష్మీనరసింహారావు మృతి. - నివాళులర్పించిన పలువురు రాజకీయ నాయకులు, మండల ప్రముఖులు.



**అక్షర విజేత బోనకల్ :**

మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త చన్నా లక్ష్మీ నరసింహారావు(78) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. అతనికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. లక్ష్మీ నరసింహారావు గత 40 సంవత్సరాలుగా పారా బాయిల్డ్ రైస్ మిల్లు, నూనె మిల్లు, పప్పుల మిల్లు, ఫర్టిలైజర్, ధాన్యం వ్యాపారం, లాంటి పలు వ్యాపారాలు నిర్వహిస్తూ మండలం లో నిజాయితీ గల వ్యాపారస్థునిగా పేరు తెచ్చుకున్నారు. ఇదే రోజున వారి సోదరుడు కీర్తిశేషులు చన్న నాగేశ్వరరావు సతీమణి కమలేశ్వరి (59) కూడా మరణించడం జరిగింది. కమలేశ్వరి నేత్రాలను వారి కుటుంబ సభ్యులు నేత్రనిది కి దానం చేయడం జరిగినది.. వారిరువురి మృతదేహాలకు పలువురు రాజకీయ నాయకులు మండల ప్రముఖులు నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం రాష్ట్ర సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, సిపిఎం నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు దొండపాటి నాగేశ్వరరావు, కిలారు సురేష్, తెల్లాకుల శ్రీనివాసరావు టిఆర్ఎస్ మధిర నియోజకవర్గం ఇంచార్జ్ లింగాల కమల్ రాజు, టీఆర్ఎస్ నాయకులు బానోతు కొండా, కొమ్మినేని ఉపేందర్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చెడె వెంకటేశ్వరరావు, సభ్యులు గుర్రం పూర్ణయ్య, పల్లబోతుల గోపి, రంగా జనార్ధన్, వెచ్చ సీతరామయ్య, రాయపూడి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు రావుట్ల సత్యనారాయణ, మైనేని రవికుమార్ తదితరులు వున్నారు.



## ఖమ్మం లో మాదిగ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల అవగాహనా సదస్సు

**అక్షర విజేత ఖమ్మం:**

మాదిగ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల అవగాహనా సదస్సును ఖమ్మంలోని అంబేద్కర్ భవన్‌లో ఆదివారం మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు డాక్టర్ జె.చంద్రమౌళేశ్వరరావు, బొక్కా దయాకర్, కె.అనిల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో వ్యాపార రంగంలో రాణించడం ఎలా.? పారిశ్రామిక రంగంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా మనుకున్న అవకాశాలు, మార్కెటింగ్ రంగంలో మెజార్టి వాటాను పొందడం ఎలా..? వివిధ రకాల పరిశ్రమ స్థాపనకు స్థలం పొందడ ఎలా..? వ్యాపార రంగంలోకి ప్రవేశించకపోతే జరిగే నష్టాలు, కలిగే ప్రయోజనాలు తదితర అంశాలపై నిపుణులచేత అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు గుంటూరుకు చెందిన ఈటిఎండి ఫౌండర్ ఏ.ఎం డేవిడ్ రాజు, కెయు రిటైర్డ్ ప్రొఫెసర్ జె.మధుకర్ హాజరు కానున్నట్లు తెలిపారు. మాదిగ నిరుద్యోగులు ఈ సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.




# రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణన చారిత్రాత్మక నిర్ణయం





**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాలి అనిల్ కుమార్**

**అక్షర విజేత పటాన్ చేరు :**

హైదరాబాద్ బేగంపేట్ లోని పూలే భవన్ లో సీఎం రేవంత్ రెడ్డి, టిపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన బీసీ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాలి అనిల్ కుమార్.కాంగ్రెస్ పార్టీ కులగణన చేపట్టి.. బీసీ రిజర్వేషన్ల ప్రక్రియను మొదలు పెట్టినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మలివిడత కులగణన కూడా వేగవంతం చేసి.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి పుష్పగుచ్చం అందించి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం గాలి అనిల్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణన పేరుతో చారిత్రాత్మక నిర్?ణయం తీసుకున్నదని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు కూడా అమలు చేస్తుందని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోనే బీసీ కులగణన జరగడం గర్వకారణమన్నారు. తెలంగాణను ఆదర్శంగా తీసుకొని మిగిలిన రాష్ట్రాల్లోనూ బీసీ కులగణన ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రాష్ట్రంలోని బీసీలందరు కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటారని చెప్పారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ఆశిస్సులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు.

# ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అగ్రకులాల నోట్లను తిరస్కరించి, ఓట్లను బీసీలకు వేయండి






**-రాష్ట్రంలో రెడ్ల పాలన పోవాలంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలను గెలుపించాలి.**

**-ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి పూల రవీందర్ గెలుపు-రాష్ట్ర రాజకీయాలకు మలుపు**

**-ఐదు శాతం ఉన్న రెడ్లు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎలా గెలుస్తారు**

**-ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలు గెలిస్తే 2028లో బీసీ సీఎం ఖాయం**

**-ఈ ఎన్నికలు బడుగుల ఆత్మగౌరవానికి , బలిసినోళ్ళ ఆధిపత్యానికి మధ్య జరుగుతున్న పోరు.**

**-బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి.**

**అక్షర విజేత ఖమ్మం:**

స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో బిసి అభ్యర్థ పూల రవీందర్ ను బీసీలంతా ఏకమై భారీ మెజార్టీతో గెలిపించాలని బీసీలను గెలిపించడం ద్వారా రాష్ట్రం లో బీసీల రాజకీయ శకం ప్రారంభమవుతుందని రాష్ట్ర రాజకీయాలను రేపటి భవిష్యత్ లో బీసీలే శాసించనున్నారని అన్నారు . నేడు ఖమ్మం జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రేస్ క్లబ్ లో బీసీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకర శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీసీ సంఘాల సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు . ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీ అభ్యర్థులను గెలిపించడానికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి 26వ తేదీ వరకు ఎన్నికలు జరిగే జిల్లాలో ఓటు మనదే- సీటు మనదే మేము ఎంతో మాకు అంత అనే నినాదంతో ప్రచార యాత్ర నిర్వహిస్తున్నామని , అందులో భాగంగానే ఖమ్మం జిల్లా కేంద్రానికి జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ విచ్చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థి పూల రవీందర్ ను బీసీ, ఎస్సీ ఎస్టీ మైనార్టీలు అంతా సంఘటితమై గెలిపిస్తే రాష్ట్ర రాజకీయాలలో రెడ్ల రాజకీయాలకు అడ్డుకట్ట వేసి, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి బీసీ సీఎం కావడం ఖాయమని అన్నారు . నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం 27 వేల ఓట్లు ఉంటే కేవలం 2000 ఓటు మాత్రమే రెడ్డి సామాజిక వర్గానికి ఉన్నాయని మిగతా 25 వేల ఓట్లు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలే ఉన్నాయని ఎన్నికలు ఐదు శాతం కూడా లేని రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు నలుగురు అభ్యర్థులు నిలబడితే 90 శాతం ఉన్న బీసీలు ఒక్కరే ఉన్నారని దీనితో బీసీల ఓటు బీసీలు వేసుకున్న 100% విజయం సాధించి రారని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు . తెలంగాణ రాష్ట్రంలో ఐదు శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి అన్ని ఉపాధ్యాయ సంఘాలు గెలుపు గుర్రాల పెరుతో రెడ్లకు బి పామ్ లు ఇచ్చాయని , బీసీలకు మాత్రం టికెట్లు నిరాకరించి బహుజనులను అవమానించారని , అందుకే ఈ ఎన్నికలలో నల్లగొండ, వరంగల్, ఖమ్మం నియోజక వర్గంలో ఓటును ఆయుధంగా చేసుకుని రెడ్ల పాలనకు బహుజనులు అంత ఏకమై వారికి చరమగీతం పాడాలంటే ప్రస్తుతం జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో "బీసీల ఓటు బీసీలకే వేయాలని పేర్కొన్నారు . అగ్రకుల అభ్యర్థుల నోట్లను ఉపాధ్యాయ సమాజం తిరస్కరించి బీసీ అభ్యర్థులకు ఓట్లు వేయాలని తద్వారా బీసీల రాజకీయ అధికారానికి పునాదులు పడి 2028 లో తెలంగాణ రాష్ట్రంలో బీసీ రాజ్యం సిద్ధిస్తుందని ఆయన తెలిపారు . ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర చట్టసభలలో ఐదు శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి 43 ఎమ్మెల్యేలు ఉన్నారని 17 మంది పార్లమెంట్ సభ్యులలో పదిమంది ఎంపీలు ఉన్నారని , మళ్లీ తెలంగాణలో రెడ్డి సామాజిక వర్గానికి సంబంధించిన అభ్యర్థులను గెలిపించడం ద్వారా బీసీలు తమకు తామే రాజకీయ సమాధి చేసుకుంటారనే విషయాన్ని బీసీలు గ్రహించాలని ఆయన కోరారు . నియోజకవర్గం నుండి ఉపాధ్యాయ అభ్యర్థిగా బరిలో ఉన్న పూల రవీందర్ గెలుపు ఇప్పటికే కాయమైందని ఇక మెజార్టీ నే మిగిలి ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు . ఈ ఎన్నికలలో బీసీల రాజకీయ చైతన్యాన్ని, ఐక్యత ను చూపెట్టి బీసీల తడాఖాను చూపించాలని ఆయన పిలుపునిచ్చారు . బిసిల గెలుపుతో రాష్ట్ర రాజకీయా చిత్రపటమే మారిపోనుందని , బీసీల గెలుపు రాజకీయాలకు మలుపు అన్నారు . బీసీలు గెలువడం ద్వార బీసీల ఆత్మగౌరవం పెరుగుతుందన్నారు . బీసీలలోని ప్రతి ఒక్క వ్యక్తి తాము గెలిచినట్లుగా భావించి అఖండ మెజార్టీతో బీసీ అభ్యర్థులను గెలిపించి ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీల వాదాన్ని నిలబెట్టాలని ఆయన బీసీలకు విజ్ఞప్తి చేశారు . తెలంగాణ రాష్ట్రంలో రెడ్ల పాలనకు చరమగీతం పాడాలంటే ఈ ఎమ్మెల్సీ ఎన్నికలే బీసీలు వేదికగా చేసుకోవాలని , ఈ ఎన్నికలలో అగ్రకులాలకు బీసీలు తమ ఓట్లు నిరాకరించడం ద్వారా వారిని ఓడించి , బీసీలను గెలుపించి బీసీలు రాజకీయ అధికారం కైవసం చేసుకోవాల్నరు . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఉద్యమకారుల ఫోరం కన్వీనర్ డాక్టర్ కేవీ కృష్ణారావు , బీసీ సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ పేట్లూరి విజయ్ కుమార్ , ఖమ్మం జిల్లా సంచారజాతుల సంఘం కన్వీనర్ వల్లె సోమరాజు , బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు మోత్కూరి వెంకటేశ్వర చారి , పసుపులేటి నాసరయ్య , బీసీ సంక్షేమ సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ , బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు విక్రమ్ గౌడ్ , బీసీ సంక్షేమ సంఘం కొత్తగూడెం అధ్యక్షులు అంకిరెడ్డి ప్రసాద్ , బీసీ కులాల ఐక్యవేదిక బాధ్యులు పద్మాచారి నరేందర్ , బాలాజీ తదితరులు పాల్గొన్నారు .

# జానంపేటలో గుడుంబా తయారుకు కొమ్ము కాస్తున్న ఎక్సైజ్ , సివిల్ పోలీసులు

**అక్షరవిజేత,మణుగూరు :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలో గుడుంబా ఏరులై పారుతుంది, పట్టించుకునే నాధుడే కరువైపోయింది. ఈ గుడుంబా వల్ల మధ్యతరగతి కుటుంబాలు, వారి జీవితాలు చిన్నాభిన్నమవుతున్నాయి, అయినప్పటికీ ఆ శాఖ అధికారులు మౌనం వహిస్తూ నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారు, దీనికి కారణం నెల నెల వారికి ముడుపులు మియామ్యాలు అందుతున్నట్లు స్థానికులు అనుకుంటున్నట్లు సమాచారం. ఇందుకు ముఖ్య కారణం జానంపేట గ్రామ నివాసి అయిన కారం మణమ్మ గత పది సంత్సరాల నుండి గుడుంబా తయారుచేస్తూ అనేక మార్లు ప్రభుత్వాధికారులు హెచ్చరింపబడినప్పటికీ ఆమె తన వృత్తిని మానలేదు అనటానికి ప్రస్తుత పరిస్థితి నిదర్శనంగా ఉంది, ఆమెను పలుమార్లు గుడుంబా తయారు చేసే వృత్తి మానెయ్యమని ఎక్సైజ్ వారు చెప్పి మరియు తెలంగాణ ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం కూడా అందజేశారు. కానీ ఆమెతో ఎక్సైజ్ శాఖ అధికారులు మరియు బయ్యారం కొంతమంది పోలీసులు ప్రతి నెల ఆమె దగ్గర నుండి ఎంతో కొంత లబ్ధి పొందుతూ ఆమె వృత్తిని కొనసాగించే విధంగా సహకరిస్తున్నారు అని పలువురు అనుకుంటున్నారు కనుక జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్. పి స్పందించి ఆమె చేసే గుడుంబా వ్యాపారాన్ని నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.





# జెడ్ పి.హెచ్.ఎస్ స్కూల్ ఉన్నంత పాఠశాల టేకుమట్ల







## -ఆజాద్ చంద్రశేఖర్ 119 వ జయంతి
## -తెలంగాణ అమరుడు కొండేటి వేణుగోపాల్ రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో
## -కుసుమ సిద్ధారెడ్డి జాతియోద్యమ

అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి

ప్రముఖ జాతీయ ఉద్యమ విప్లవకారుడు ఆజాద్ చంద్రశేఖర్ 119వ జయంతి జెడ్ పి హెచ్ ఎస్ టేకుమట్ల పాఠశాలలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థులకు జాతీయోద్యమం జాతీయ నాయకుల చరిత్ర అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించి జాతీయ ఉద్యమం జాతీయ నాయకుల చరిత్ర పై క్విజ్ పోటీలు నిర్వహించి విద్యార్థులకు జాతీయ నాయకుల పుస్తకాలను బహుమతులుగా అందజేయడం జరిగింది ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షులు కుసుమ సిద్ధారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు జాతీయ ఉద్యమాన్ని జాతీయ నాయకుల చరిత్రను పూర్తిగా తీసుకొని విద్యార్థులు జాతీయ భావాలు నైతిక విలువలు పెంపొందించుకోవాలని ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదిగి సమాజ సేవకులుగా ఎదగాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి పాపయ్య ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# వర్కింగ్ జర్నలిస్టులు అందరూ సభ్యత్వ నమోదు చేసుకోవాలి





## టీఎస్ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్.

అక్షర విజేత ములుగు ప్రతినిధి:

తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు నారగోని పురుషోత్తం ఆదేశాల మేరకు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ములుగు జిల్లాలో యూనియన్ సభ్యత్వాలను శనివారం జిల్లా కేంద్రంలో ములుగు జిల్లా అధ్యక్షుడు చల్లగురుగుల రాజు, ప్రధాన కార్యదర్శి సంగ రంజిత్ కుమార్ లు కలిసి యూనియన్ సభ్యత్వ నమోదు కార్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పట్ల ఏ యూనియన్లు ఏనాడు కూడా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో ప్రతి సభ్యునికి 5 లక్షల ప్రమాద భీమా ను రాష్ట్రం అంతటా అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు చల్లగురుగుల రాజు మాట్లాడుతూ ఈ యొక్క సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్క జర్నలిస్టు ఉపయోగించు కోవాలని, ములుగు జిల్లాలోని జర్నలిస్టులందరూ సభ్యత్వం తీసుకొని దీనివల్ల వల్ల కలిగే ప్రయోజనాలను సభ్యులందరికీ వివరించారు. అదేవిధంగా విలేకరులందరం కలిసి ఐకమత్యంగా పోరాడాలనేదే మన యూనియన్ యొక్క లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ జె యు ములుగు జిల్లా గౌరవ అధ్యక్షుడు పడమటింటి నగేష్, కోశాధికారి పొన్నాల స్వామి, ఉపాధ్యక్షులు ఏ నరేష్,హరినాదం, కునూరు మహేందర్ ,కిరణ్ ,ఆర్గనైజింగ్ సెక్రటరీ తిప్పనపల్లి రాజు,కే రాజు, ఈసీ మెంబర్లు కవ్వంపల్లి అనిల్ కుమార్, ఎం సంపత్, కోటిలింగాచారి, సభ్యులు సంపంగి సాంబరాజు, కె రవి, గండ్రత్ విజయాకర్, రమేష్ ,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాన్ని రాత్రి ఆకస్మికంగాతనిఖీ చేసిన ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.







## -విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్.

అక్షర విజేత ములుగు ప్రతినిధి:

ములుగు మండలం, జాకారం లోని,తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కళాశాల బాలుర వసతి గృహాన్ని శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా సందర్శించారు. వసతి గృహం లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని రికార్డులు పరిశీలించారు.విద్యార్థులకు వండిన భోజనాన్ని పరిశీలించారు. టీచర్స్, మెస్ కమిటీతో భోజనం ఎలా ఉంటుందని అడిగి తెలుసుకున్నారు. రోజూ వారీగా భోజనాన్ని ఎవరెవరు రుచి చూస్తున్నారని అడిగారు. అలాగే బియ్యం బస్తాలలో ఉన్న బియ్యాన్ని చూసి, బియ్యం స్టాక్ రిజిస్టర్ ను చెక్ చేశారు. బియ్యాన్ని ఎప్పుడెప్పుడు శు భ్రం చేస్తున్నారని వంట ఏజెన్సీ నిర్వాహకులను ప్రశ్నించారు. ఏ రోజుకారోజు బియ్యాన్ని శుభ్రం చేస్తామని వారు తెలిపారు. బియ్యంలో పురుగులేమీ రావడం లేదు కదా అని ఆరా తీశారు. రావడం లేదని నిర్వహకులు తెలిపారు. అలాగే నిల్వ ఉంచిన కూరగాయలను కలెక్టర్ పరిశీలించారు. తర్వాత విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. భోజనం చేస్తూ విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్న%శీ%, రాత్రి భోజనం, స్నాక్స్ అందిస్తున్నారా అని ఆరా తీశారు. ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని విద్యార్థులకు సూచించారు. అంతకముందు విద్యార్థుల స్టడీ అవర్ ను పరిశీలించారు. పదో తరగతి పరీక్షలకు ఎలా సిద్ధం అవుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఆటలు ఆడుతారని అడిగారు. భవిష్యత్తులో మీరేం అవుతారని, మీ ఆశయం ఏమిటని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.వ్యక్తిత్వ వికాసం పెంపొందించే మంచి మాటలు చెబుతూనే.. జీవిత లక్ష్యం ఏమిటని కుశల ప్రశ్నలను సంధించి విద్యార్థుల నుండి సమాధానాలు రాబట్టారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎలాంటి వత్తిడి లేకుండా చదవాలని సూచించారు. వెనుకంజలో ఉన్న సబ్జెక్టుపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని తెలిపారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టంతో కాకుండా ఇష్టంగా చదవాలని, మానసిక ఒత్తిడికి గురికావొద్దని సూచించారు. పది ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తుకు తొలిమెట్టు అని, భవిష్యత్ లక్ష్య సాధనకు దిక్సూచి అని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే పరిశీలించి నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# మండల కేంద్రంలో ఘనంగా కామ్రేడ్ నరసింహ 34 వ వర్ధంతి



అక్షర విజేత వీపనగండ్ల:

సిపిఎం వీపనగండ్ల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ నరసింహ 34 వ వర్ధంతి సభను వీపనగండ్ల బస్టాండ్ దగ్గర పార్టీ శాఖ కార్యదర్శి ఈశ్వర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముందుగా కామ్రేడ్ నరసింహ చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు సిహెచ్ వెంకటయ్య, బాలస్వామి పూలమాల వేసే నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి మాట్లాడుతూ కామ్రేడ్ నరసింహ 1991 ఫిబ్రవరి 22న నరహంతకు నక్సలైట్ల గుండాల చేతిలో బాంబు దాడిలో చనిపోవడం జరిగింది. కామ్రేడ్ నరసింహ విద్యార్థి దశ నుండ ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమంలో హాస్టల్ విద్యార్థుల సమస్యలపై, ప్రభుత్వ స్కూల్ విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించేవాడు. కరువు సమయంలో అంబలి కేంద్రాలు నిర్వహించి పేదవాళ్లకు అండగా ఉన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించే భూ పోరాటాల్లో ముందుండి పోరాటంలో పాల్గొనేవాడు. పెబ్బేరు కళాశాలలో ఏబీవీపీ అడ్డగా ఉంటే అక్కడ ఎస్ఎఫ్ఐ జెండాను నాటి కళాశాల ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ ని గెలిపించడం జరిగింది. ఈ రకంగా విద్యార్థి ప్రజా పోరాటాల్లో ముందుడి పనిచేస్తున్న క్రమంలో ఓర్వలేని దుండగులు కామ్రేడ్ నరసింహను చంపడం జరిగింది. తను చంపిన తన నమ్మిన సిద్ధాంతం ఆశయం ఇప్పటికీ బ్రతికి ఉన్నాయని. వారి ఆశయ సాధన కోసం కార్యకర్తలు నిరంతరం పని చేస్తారని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతుందని. దీనికి వ్యతిరేకంగా లౌకిక శక్తులను అందర్నీ కలుపుకొని పోరాటాలు నిర్వహించాలని. కుల,మత అసమానతలు లేని సమాజం కోసం పోరాటం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు సిహెచ్ వెంకటయ్య, బాలస్వామి, గ్రామ నాయకులు ఆశన్న, ఈశ్వర్, వెంకటేశ్వర్ గౌడ్, రాముడు, రామకృష్ణ ,నవీన్, ఎస్ రవీందర్ రెడ్డి, నక్క విష్ణు, ముంత రాజు, భరత్ రెడ్డి,రామకృష్ణ, శ్రీను, మిద్య వెంకటయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి ఆయా తల్లి అంతక్రియలకు



## ఆర్థిక సాయం అందజేసిన బీవీజీ ఫౌండేషన్ చైర్మన్ -కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుడాక్టర్ సంపత్

అక్షర విజేత, తాండూరు

అంతారం గ్రామానికి చెందిన అంగన్వాడి ఆయా తల్లి అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేసిన బీవీజీ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుడాక్టర్ సంపత్ వివరాలు ఇలా ఉన్నాయి. తాండూరు మండలం అంతారం గ్రామానికి చెందిన చించేడు బసమ్మ శుక్రవారం మధ్యాహ్నం అకస్మాత్తుగా ఇంట్లో కింద పడిపోయింది. ఇది గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం తాండూరు జిల్లా ఆస్పత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు బసమ్మ అప్పటికే మరణించిందని చెప్పారు.

బసమ్మ అంతక్రియలు శనివారం నిర్వహిస్తుండగా ఈ విషయాన్ని గ్రామ మాజీ ఉపసర్పంచ్ జీవరత్నం మాజీ, ఏఎంసీ డైరెక్టర్ ప్రకాష్ యువ నాయకులు నక్కల రాజు బర్దే కృష్ణ తాండూర్ బాలాజీ ఆసుపత్రి అధినేత బీవీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్, సంపత్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు వెంటనే స్పందించిన డాక్టర్, సంపత్ కుమార్ తన వంతు ఆర్థిక సాయం అందజేశారు. వారి అనుచరులు బసమ్మ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆర్థిక సాయం చేసిన డాక్టర్ సంపత్ కుమార్ రుణపడి ఉంటామని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

# తెలంగాణ బాలోత్సవం రేపే పిల్లల లైబ్రరీ ప్రారంభం



హైదరాబాద్: సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ బాలోత్సవం ఆధ్వర్యంలో "పుస్తకాలతో హాయ్ హాయ్%౫%% స్మార్ట్ ఫోన్లకు బై బై" నినాదంతో పిల్లల లైబ్రరీ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలోత్సవం ప్రతినిధులు మాట్లాడుతూ, నేటి యుగంలో చిన్నారులు మొబైల్ స్క్రీన్లలో మునిగిపోతున్నారు. టాబ్లెట్లు, ఫోన్లు చిన్నారుల చేతుల్లో పట్టాలుగా మారాయి. దీని వల్ల ఊహాశక్తి తగ్గిపోతోంది, ప్రశ్నించే ధోరణి మందగిస్తోంది. ఈ పరిస్థితిని మారుస్తూ, పిల్లల్లో చదువుపై ఆసక్తిని పెంచే లక్ష్యంతో బాలోత్సవం చిల్డ్రన్స్ లైబ్రరీను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఈ గ్రంథాలయంలో అన్ని భాషల్లో పిల్లలకు అనువైన పుస్తకాలు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఇందులో సైన్స్, సాహిత్యం, కథలు, జీవిత గాథలు, విద్యతో పాటు సృజనాత్మకతను పెంపొందించే అనేక గ్రంథాలు ఉన్నాయి. తెలుగు, ఇంగ్లీష్, హిందీ, ఇతర భాషలలో ప్రత్యేకంగా ఎంపిక చేసిన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. ప్రతి వారం ప్రత్యేక కథా సమాహారాలు, పఠన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. లైబ్రరీ ప్రతిరోజూ సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు, ఆదివారం లేదా సెలవు రోజులలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. "తల్లిదండ్రులు తమ పిల్లలకు కథలు చదివించాలి, వారిని గ్రంథాలయాలకు తీసుకెళ్లాలి. విజ్ఞాన ప్రపంచంతో వారిని పరిచయం చేయాలి. స్నేహితులతో కలిసి కూర్చొని చదివే అనుభూతి వారికి కొత్త లోకాన్ని పరిచయం చేస్తుంది" అని బాలోత్సవం సభ్యులు తెలిపారు. ఫిబ్రవరి 23, 2025, ఆదివారం ఉదయం11 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో లైబ్రరీ ప్రారంభోత్సవం జరగనుంది. పిల్లలతో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలలు, విద్యాసంస్థలు లైబ్రరీ ప్రారంభానికి హాజరై, పఠన సాంస్కృతిని ప్రోత్సహించాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బాలోత్సవం అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎన్. సోమయ్య, ఉపాధ్యక్షురాలు కె. సుజావతి, నవీన్, బ్రహ్మణి, రజిత, జ్ఞానదీప్ పాల్గొన్నారు.

## అధికార పార్టీ బిఆర్ఎస్ పై బురద చల్లడం సిగ్గుచేటు

### -బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి



**అక్షర విజేత, గణపురం:**

గణపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి అధ్యక్షతనసమావేశాన్నినిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకాంగ్రెస్ నాయకు లను ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉంటున్నారని హత్యతో సంబంధంలేని వ్యక్తులను అపాధించేలా కాంగ్రెస్ నాయకులు కుట్ర పన్నుతున్నారు.హత్య విషయంలో రాజకీయం చేయడం మంచిది కాదని, హత్య కు భూ వివాదాలు కారణమని స్థానిక ప్రజలు, పోలిసులు చెప్పున్నప్పటికి, కావాలని కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు,మాజీ మంత్రి హరీష్ రావు,మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డిపై అనవసర ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. మీ పార్టీలో అంతర్గత స్వేచతో కొట్లాడుకునే మీరు ప్రజలను పక్కదారి పట్టించేందుకు చిల్లర మాటలు మానేయాలని అన్నాను. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డిపై ఇంకొకసారి నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు.ఎవరి చరిత్ర ఏమిటో ప్రజలకు తెలుసని, ప్రభుత్వంలో ఉన్నది మీరే కదా దమ్ముంటే సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు.మీ అసమర్థ పాలనను కప్పిపుచ్చుకోవడానికి బీఆర్ఎస్ పై అసత్యపు ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీ పై అసత్యపు ఆరోపణలు చేయడం మానుకొని, ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎస్సిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, చెల్పూర్ మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు, కార్యదర్శి పేరాల దేవేందర్ రావు కెటిఆర్ సేన జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి,మాజీ సర్పంచ్ కట్ల ప్రశాంతి శంకరయ్య, సీనియర్ నాయకులు జానయ్య, బొట్ల స్వామి, మార్త సుధాకర్, యూత్ నాయకులు గాజర్ల చింటూ ,సీతారాంపూర్ మాజీ సర్పంచ్ గంధం సుధాకర్, ధర్మరావుపేట గ్రామ కమిటీ ప్రెసిడెంట్ ఆకుల రాజకుమార్, ఓదెలు సాయి, చక్రి, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలి.

### - ప్రత్యేక ఆకర్షణగా ఆలయానికి ముఖద్వారం నిర్మాణం చేయాలని విజ్ఞప్తి

### - పడమటి ఆంజనేయస్వామి భక్త బృందం మక్తల్



**అక్షర విజేత... నారాయణపేట/ మక్తల్**

మఖ్తల్ వాసులమైన మేము పడమటి ఆంజనేయ స్వామి ఆలయాన్ని అత్యంత పవిత్రంగా హనుమంతుడిని ఇలవేల్పుగా భావిస్తారని కేవలం మఖ్తల్ మాత్రమే కాకుండా ఇతర రాష్ట్రాలలో సైతం స్వామి వారికి భక్తులు ఉన్నారన్న విషయం విదితమే. జాతీయ రహదారి పక్కగా ఉన్న మన దేవాలయం , ఆలయ ప్రాంగణంలో ఉన్న ఎత్తైన హనుమంతుడి విగ్రహం ఆ రహదారి గుండా ప్రయాణించే ఎందరో ప్రయాణికులకు , భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయని అయితే ఇటీవల ఆలయ పరిసరాల్లో జరుగుతున్న స్వల్ప నిర్మాణాలు , వీధి వ్యాపార కేంద్రాల వలన , ప్రత్యేక సందర్భాలలో వేసే బ్యానర్ల వలన ఆలయ ఆవరణ పూర్తిగా మూసివేయబడి భక్తుల దర్శనానికి బాగా ఇబ్బంది కలిగించుచున్నాయి. కావునా వాటిని తొలగించి పరిమిత సంఖ్యలో పరిమిత స్థలములోనే క్రవిక్రయ కేంద్రాల నిర్వహణ జరిగేలా చూడాలని కోరారు. సంగంబండ రోడ్డుకు వెళ్ళే మార్గములో లేదా ఆలయ ప్రాంగణంలో శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయము అనే ముఖద్వారము లేదా బోర్డు సూచిక ను ఏర్పాటు చేయాలనీ మఖ్తల్ వాసులందరి తరపున కోరుతున్నామని తెలిపారు. ఆలయ ఆవరణలో ప్రస్తుతం అన్య మతస్తుల పూజా సామాగ్రి , పువ్వుల దుకాణాల నిర్వహణ జరగడం కూడా భక్తుల మనోభావాలకు భంగం కలిగించేలా ఉన్నది. వాటిపై కూడా చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. శనివారం , అమావాస్య , పౌర్ణిమ వంటి ప్రత్యేక దినాల్లో ఆలయ సందర్శన చేసే భక్తుల సంఖ్య ఎక్కువ. ఆ సందర్భంలో వాహన పార్కింగ్ సమస్య వలన కూడా చాలమంది కుటుంబాలతో వచ్చే భక్తులు చిన్నారులు , సీనియర్ సిటిజన్స్ చాల సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వర్షాకాలంలో వచ్చే మురుగు నీటి సమస్య కూడా తీవ్ర ఇబ్బందిని కలుగచేస్తున్నదని ఆ విషయమై ఉన్నతాధికారులతో చర్చించి పరిష్కార దిశగా ప్రయత్నం చేయాలని కోరుతున్నామని దయచేసి మఖ్తల్ పడమటి ఆంజనేయ స్వామి భక్త బృందం తరపున చేయు విజ్ఞప్తిని దృష్టిలో ఉంచుకుని వీలైనంత త్వరగా పై సమస్యల పరిష్కారం దిశగా కృషి చేయాలని ఆలయ ప్రతిష్టను పవిత్రతను కాపాడాలని ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కర్ని కృష్ణమూర్తి ,మహేష్ సాగర్ , మంజునాథ్, భీమేష్, వంశీ,నాని ,వినయ్,ప్రదీప్, నరసింహ స్వామి భక్తులు పాల్గొన్నారు.






## ఖమ్మం షైన్ ఇండియా స్కూల్ లో ఘనంగా సైన్స్ ఎక్స్ పో





**అక్షర విజేత ఖమ్మం టౌన్ :**

ఖమ్మం నగరంలోని షైన్ ఇండియా స్కూల్ లో శనివారం ఘనంగా సైన్స్ ఎక్స్ పో ని నిర్వహించడం జరిగింది.ఈ విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనను ఖమ్మం నగర మేయర్ నీరజ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు కేవలం సంప్రదాయ బద్దంగా కాకుండా ఆధునిక ఆలోచనలను జోడించి విద్య ను అందించాలని తద్వారా వారిలో సృజనాత్మకత పెంపొందుతుందని పేర్కొన్నారు.మరో ముఖ్య అతిధిగా ఖమ్మం జిల్లా ఫెమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు హాజరై మాట్లాడుతూ విద్య అనేది ఉపన్యాస పద్ధతిలో కాకుండా చేయడం ద్వారా నేర్చుకోవడం అనే విధానంలో అందించడం జరగాలని, ఇలాంటి సైన్స్ ఎక్స్ పో లు పిల్లలలో నేను చేయగలను,నేను సాధించగలను అనే భావనలను పెంపోందిస్తాయని పేర్కొన్నారు.సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శినున్నానాగేశ్వరావు , ఖమ్మం జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్(ట్రస్మా) అధ్యక్షులు గుర్రం కాంతారావు ,జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు ,డాక్టర్ గట్టినేని సురేష్ ,డాక్టర్ మేదరమెట్ల అనిల్ కుమార్ ,డాక్టర్ గుమ్మడి రాఘవేంద్ర పాల్గొని



విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్ట్ లను సందర్శించి వారికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం లో షైన్ ఇండియా స్కూల్ చైర్మన్ తాళ్లూరి సృజన్ కుమార్, కరెస్పాండెంట్ తాళ్లూరి ఉషారాణి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధస్సు ఒక చారిత్రిక విప్లవం





### -ఐఎల్ శిక్షణా తరగతుల్లో వక్తలు

ప్రపంచంలో నూతన ఒరవడి సృష్టిస్తున్న కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్) (ఏఐ)తో న్యాయ వ్యవస్థలో చారిత్రిక విప్లవం రానుందని హైకోర్టు న్యాయవాది బిక్కా భగత్ సేన్ , సీనియర్ న్యాయవాది గంటా విద్యాసాగర్ రెడ్డి తెలిపారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) ఖమ్మంజిల్లా సమితి ఆధ్వర్యంలో శనివారం స్థానిక డిపిఆర్సిలో న్యాయవాదులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులను జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి కె. ఉమాదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉమాదేవి మాట్లాడుతూ న్యాయవాదులు నిత్యం అధ్యయనం చేస్తూ వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని పెరిగిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. న్యాయవాదులు నిత్యం విద్యార్థులేనన్న వాస్తవాన్ని గుర్తెరగాలని ఆమె తెలిపారు. బిక్క భగత్సేన్ కృత్రిమ మేధస్సుపై మాట్లాడుతూ ప్రస్తుతమున్న సాంకేతిక పరిజ్ఞానంతో న్యాయవాదులు పోటీపడాలంటే కృత్రిమ మేధస్సు చాలా -అవసరం అన్నారు. జూనియర్ న్యాయవాదులకు న్యాయ వ్యవస్థలోని ప్రాథమిక దశ నుంచి తుది దశ వరకు కృత్రిమ మేధస్సు వివిధ కేసులలో వాదనలకు ఉపయోగపడుతుందన్నారు. సీనియర్ న్యాయవాది గంటా -విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన మూడు చట్టాలలో భారతీయ సాక్ష అధినియం (బిఎన్ఏ) అతి ముఖ్యమైందన్నారు. కొత్తగా వచ్చిన ఇన్ఫార్మేషన్ టెక్నాలజీకి అనుగుణంగా ఈ చట్టాలలో మార్పులు చేశారని ఇప్పుడు నేరస్తులు తప్పించుకోవడానికి అవకాశం లేదన్నారు. గతంలో ఉన్న ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ 1972 స్థానంలో బిఎన్ఏను తీసుకు వచ్చారని ఇప్పుడు సమాజంలో మార్పులకు అనుగుణంగా చట్టంలో మార్పులు చేయడం జరిగిందన్నారు. పాత చట్టంలోని లోసుగులను నేరస్తులు అనుకూలంగా మార్చుకుని బయట పడేవారని ప్రస్తుత చట్టంలో అటువంటి అవకాశం లేదని విద్యాసాగర్రెడ్డి తెలిపారు. క్రాస్ ఎగ్జామినేషన్ అనేది ఒక రోజులో -వచ్చే విద్య కాదని అనునిత్యం సాధన చేయడం వల్ల వృద్ధి చెందుతుందన్నారు. సాధన లేకుండా న్యాయవాద వృత్తిలో కొనసాగం కష్టమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు వెంపటి అపర్ణ, ఎస్సి, -ఎస్టి కోర్టు న్యాయమూర్తి దేవినేని రాంప్రసాదరావు, ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి అర్చనాకుమారి, మహిళా కోర్టు న్యాయమూర్తి వాసుకుల శీనయ్య, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కల్పన, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి బెక్కం రజని, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా జనార్ధన్, ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. శ్రీనివాస్, ఐఏఎల్ సీనియర్ నాయకులు పోట్ల మాధవరావు, పెమ్మసాని పట్టాభి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ కె




లతీఫ్, ఓరుగంటి శేషగిరి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుంకర సత్యనారాయణ, బాగం -మాధవరావు, ఐఏఎల్ నాయకులు నవీన్, తెల్లపోలు వెంకట్రావు, ఇమావలి, ఉమామహేశ్వరరావు, జివి లక్ష్మి నారాయణ, కె. శరత్బాబు, పెద్ద సంఖ్యలో న్యాయవాదులు పాల్గొన్నారు.

# జామ్.. జామ్...ట్రాఫిక్ జామ్





### -పార్కింగ్ లేని షాపింగ్ మాల్స్, పర్మిషన్ ఎలా ఇచ్చారు

**అక్షర విజేత... నారాయణపేట/ మక్తల్**

మక్తల్ పట్టణంలో గల టౌన్ లోకి వెళ్లే ప్రధాన రహదారి లో సూపర్ మార్కెట్, దుకాణ సముదాయాల ముందు అడ్డగోలుగా వెహికల్ ఆపి షాపింగ్ చేసుకోవడం వలన ప్రజానికానికి, అలాగే అంబేద్కర్ చౌరస్తా నుండి ఊర్లో వెళ్లే రహదారిపై వాహనాలు ఆపడం వలన ట్రాఫిక్ ని అతిక్రమించి ఎమ్మార్వో ఆఫీస్, పోలీస్ స్టేషన్,మున్సిపల్ ఆఫీస్ వెళ్లాలంటే అలాగే ముఖ్యంగా ఆసుపత్రికి వెళ్లాలంటే ట్రాఫిక్ సమస్య వల్ల తొందరగా చేరుకోలేకపోతున్నామని, చాలా ఇబ్బంది పడుతున్నామని ప్రజలు అభిప్రాయపడుతున్నారు, పెద్ద పెద్ద షాపింగ్ మాల్ లను, దుకాణ సముదాయాలను ప్రశ్నించి ట్రాఫిక్ నుంచి నియంత్రించడం, ఎందుకు ఈ నిర్లక్ష్యం అని, మొన్నటికి మొన్న జిల్లా కలెక్టర్ కారు ట్రాఫిక్ లో ఇరుక్కుపోయిన విషయం తెలిసిందే..సంబంధిత అధికారులకు ఈ ట్రాఫిక్ నియంత్రించకపోవడం, నుండి అధికారులు ఏమైనా ముడుపులు తీసుకుంటున్నారు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.పలు దుకాణ సముదాయాలకు ట్రాఫిక్ జామ్ విషయమై వివరణ కోరగా మా షాప్ ల ముందు వెహికల్ ఆపి,పెద్ద దుకాణాలకు,షాపింగ్ మాల్ లకు వెళ్లి షాపింగ్ చేస్తున్నారని మీరు పై చర్య తీసుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, అలాగే రెడ్ రోజ్ హోటల్ నుండి కూరగాయల మార్కెట్ వెళ్లే రహదారిలో పెద్ద పెద్ద వెహికల్ ఆపి , కూరగాయలు కొనే వ్యక్తులకు చాలా ఇబ్బంది పెడుతున్నారని, మనకు మక్తల్ మున్సిపాలిటీ అయినా కూడా ఎన్నో రకాల పనుల నిమిత్తం, ఆఫీసులలో పని చేసుకోవటానికి వస్తుంటారు, ఇదే రహదారిలో పోలీసు వాహనం కూడా ఈ ట్రాఫిక్ లో ఇరుక్కుపోవడం. పోలీసు వాహనం వెళ్లడానికి ట్రాఫిక్ జామ్ అయితే, మరి సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి అని ప్రజలు అభిప్రాయపడుతున్నారు, షాపింగ్ మాల్స్ నుండి రెవెన్యూ, మున్సిపాలిటీ, పోలీసు తో కుమ్మక్కయ్యారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి, ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ ట్రాఫిక్ జామ్ విషయమై ప్రత్యేక చొరవ తీసుకొని వినని పక్షంలో చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

